ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ లో
మీకు నిజం రాసే ధైర్యం ఉందా?
అందుకు
వార్త సంధ్య మీ వేదిక!
రండి — ప్రజల గళంగా,
నిజం కోసం మాతో కలవండి.
ఇప్పుడే రిపోర్టర్ గా చేరండి

RNI TGTEL/25/A5065

vaartha sandhya
# వార్త సంధ్య
తెలుగు దిన పత్రిక
నిజం నిర్భయంగా మీ ముందుకు




Published From : Rangareddy, Hyderabad e - paper.vaarthasandhya.in సంపుటి : 01 సంచిక : 68 శనివారం 21 - 02 - 2026 ఎడిటర్ : సెగ్గెం కిరణ్ కుమార్ పేజిలు : 08 వెల : 6/-

Published From : Rangareddy, Hyderabad e - paper.vaarthasandhya.in VOLUME : 01 Issue : 68 Saturday 21 - 02 - 2026 Editor : Seggem Kiran Kumar Pages : 08 Price : 6/-

# జీఎస్టీ కౌన్సిల్ తరహాలో ఏఐ కౌన్సిల్‌ను ఏర్పాటు చేయాలి

- 'ఏఐ' ప్రత్యేక వార్ రూమ్ అవసరం
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- ఏఐ శకం ఇప్పటికే మొదలైందని రేవంత్ రెడ్డి
- ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026లో పాల్గొన్న సీఎం రేవంత్‌రెడ్డి
- ఏఐ రంగంలో అపార అవకాశాలు ఉన్నాయని వ్యాఖ్య
- హైదరాబాద్‌లో ఏఐ రంగంలో పెట్టుబడి పెట్టాలని పిలుపునిచ్చిన రేవంత్ రెడ్డి
- హైదరాబాద్ అనువైన ప్రదేశం ఏఐ సదస్సులో రేవంత్ రెడ్డి
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి వార్ రూమ్‌ను ఏర్పాటు చేయాలన్న ముఖ్యమంత్రి
- ఏఐలో భారత్ గ్లోబల్ లీడర్‌గా ఎదగాలని ఆకాంక్ష
- జీఎస్టీ కౌన్సిల్‌లా ఏఐ కౌన్సిల్ ఏర్పాటు చేయాలన్న రేవంత్ రెడ్డి




**వార్త సంధ్య, ఢిల్లీ, ఫిబ్రవరి 20 :** ఏఐ రంగంలో ఎన్నో అవకాశాలు ఉన్నాయని వాటిని భారత్ అందిపుచ్చుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రతి ఆరునెలలకు ఓసారి హైదరాబాద్ వంటి ప్రదేశంలో ఏఐ సదస్సులు జరగాలని పేర్కొన్నారు. ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్‌లో పాల్గొన్న రేవంత్ రెడ్డి ప్రసంగిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఆలోచనలే మన జీవితాన్ని మార్చివేస్తాయని సీఎం పేర్కొన్నారు. వ్యాక్సిన్లు, విమానాల వంటి ఆవిష్కరణలు ప్రపంచాన్ని మార్చాయని వివరించారు. మనిషికి ఎన్నో పరిమితులు ఉండొచ్చని, ఇప్పుడు మానవుని అత్యున్నత ఆవిష్కరణ అయిన ఏఐ ఫలితాలను మనం చూస్తున్నామన్నారు. మనిషికంటే ఏఐ ఎక్కువ తెలివితేటలు కలిగి ఉందన్నారు. ప్రపంచంలోని టెక్ దిగ్గజాలని ఈ సదస్సుకు వచ్చాయన్నారు. ఏఐ శకం ఇప్పటికే మొదలైందని రేవంత్ రెడ్డి తెలిపారు. గతంలో పారిశ్రామిక విప్లవం వచ్చిందని, - మిగతా 2 లో

## ఏఐ సమ్మిట్ వద్ద
# కాంగ్రెస్ నిరసన



- రాహుల్ గాంధీని టార్గెట్ చేసిన కిషన్ రెడ్డి, బండి సంజయ్
- ఏఐ సదస్సు వద్ద యూత్ కాంగ్రెస్ అర్ధనగ్న ప్రదర్శనపై దుమారం
- రాహుల్ గాంధీ దర్శకత్వంలోనే ఇదంతా జరిగిందన్న కిషన్ రెడ్డి
- ఇది యువతను, పారిశ్రామికవేత్తలను అవమానించడమేనని విమర్శ
- కాంగ్రెస్ ద్వంద్వ వైఖరిపై మండిపడ్డ కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్
- ఒకవైపు రేవంత్ ప్రశంసలు, మరోవైపు నిరసనలంటూ ఎద్దేవా

**వార్త సంధ్య, ఢిల్లీ, ఫిబ్రవరి 20 :** ఢిల్లీలో జరుగుతున్న ప్రతిష్ఠాత్మక 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సదస్సు' వద్ద యూత్ కాంగ్రెస్ కార్యకర్తలుగా భావిస్తున్న కొందరు చొక్కాలు విప్పి నిరసన తెలపడం తీవ్ర దుమారానికి దారి తీసింది. - మిగతా 2 లో



2 లో

## ఎన్ని ఆఫర్లు వచ్చినా జీవన్ రెడ్డి
# పార్టీలోనే ఉన్నారు

- ఆయనకు అవమానం జరగకూడదు: జగ్గారెడ్డి
- పరిస్థితులు అనుకూలించకపోవడంతో జీవన్ రెడ్డి ఓడిపోయారన్న జగ్గారెడ్డి
- కాంగ్రెస్ కష్టకాలంలో ఆయన పార్టీలోనే ఉంటూ పని చేశారన్న జగ్గారెడ్డి
- ఈ విషయంలో అధిష్ఠానం చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి

# టోల్ ప్లాజాల్లో నగదు చెల్లింపులు బంద్

- ఏప్రిల్ 1 నుంచి కొత్త విధానం!
- ఏప్రిల్ 1 నుంచి టోల్ ప్లాజాల్లో నగదు చెల్లింపుల రద్దుకు ప్రతిపాదన
- ఇకపై ఫాస్టాగ్, యూపీఐ ద్వారా మాత్రమే టోల్ రుసుముల వసూలు
- 98 శాతానికి పైగా ఫాస్టాగ్ వినియోగంతో డిజిటల్ చెల్లింపుల వైపు మొగ్గు
- ట్రాఫిక్ జామ్‌ల తగ్గింపు, సమయం ఆదా లక్ష్యంగా కేంద్రం కీలక నిర్ణయం



**వార్త సంధ్య, ఢిల్లీ, ఫిబ్రవరి 20 :** జాతీయ రహదారులపై ప్రయాణించే వారికి ఇది అత్యంత కీలకమైన అప్‌డేట్. దేశవ్యాప్తంగా ఉన్న టోల్ ప్లాజాల్లో నగదు రూపంలో రుసుము చెల్లించే విధానానికి స్వస్తి పలకాలని కేంద్ర ప్రభుత్వం గట్టిగా యోచిస్తోంది. అన్నీ అనుకున్నట్లు జరిగితే, 2026 ఏప్రిల్ 1వ తేదీ నుంచి టోల్ ప్లాజాల వద్ద నగదు చెల్లింపులు పూర్తిగా రద్దు కానున్నాయి. ఆ తర్వాత టోల్ రుసుములను కేవలం ఫాస్టాగ్ లేదా యూపీఐ వంటి డిజిటల్ మార్గాల ద్వారానే చెల్లించాల్సి - మిగతా 2 లో



2 లో

## భారత్ తో సంబంధాల్లో
# కొత్త మలుపు

- వీసా సేవలను పునఃప్రారంభించిన బంగ్లాదేశ్
- ఢిల్లీలో వీసా సేవలను ప్రారంభించిన బంగ్లాదేశ్
- ప్రధానిగా తారిఖ్ రెహమాన్ బాధ్యతలు చేపట్టిన మూడు రోజుల్లోనే కీలక నిర్ణయం
- త్వరలోనే బంగ్లాదేశ్ లో వీసా సేవలను ప్రారంభించనున్న భారత్

## నాంపల్లి కోర్టుకు మరోసారి
# బాంబు బెదిరింపులు



- రెండు రోజుల వ్యవధిలోనే నాంపల్లి కోర్టుకు మరోసారి బాంబు బెదిరింపులు
- ఈమెయిల్ ద్వారా బాంబు బెదిరింపులు
- బాంబు పేలబోతోందని బెదిరించిన దుండగులు
- బాంబు, డాగ్ స్క్వాడ్ తో తనిఖీలు నిర్వహించిన పోలీసులు

**వార్త సంధ్య, హైదరాబాద్, ఫిబ్రవరి 20 :** హైదరాబాద్ నాంపల్లిలోని సీబీఐ కోర్టుకు మరోసారి బాంబు బెదిరింపులు వచ్చాయి. దుండగులు ఈమెయిల్ ద్వారా కోర్టు సిబ్బందికి ఈరోజు బెదిరింపులు పంపారు. కోర్టు ప్రాంగణంలో బాంబు అమర్చామని, దానికి టైం కూడా సెట్ చేశామని, బాంబు - మిగతా 2 లో



2 లో

# అమరావతి క్వాంటం వ్యాలీగా మారుతుంది

- ఆ రోజు త్వరలోనే వస్తుంది
- ఢిల్లీ ఏఐ సమ్మిట్ లో సీఎం చంద్రబాబు
- ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్-2026'లో రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్
- అమరావతి క్వాంటం వ్యాలీగా మారుతుందని ధీమా వ్యక్తం చేసిన సీఎం
- గూగుల్ రాకతో విశాఖ ఏఐ డేటా హబ్‌గా ఎదుగుతుందని వెల్లడి
- క్వాంటం కంప్యూటింగ్ పరికరాలు తయారు చేసేలా ఏపీలో ఎకోసిస్టం
- ప్రధాని మోదీ ఆశయాలకు అనుగుణంగా దేశాన్ని ముందుకు తీసుకెళతామని స్పష్టీకరణ

## చెప్పులతో వెంకన్న ఫొటోలు పట్టుకోవడం
# క్షమించరాని పాపం



- మంత్రి నారా లోకేశ్
- లడ్డూ కల్తీ ఆరోపణలకు నిరసనగా మండలిలో వైసీపీ నిరసన
- శ్రీవారి చిత్రపటాలను వైసీపీ ఎమ్మెల్సీలు అవమానించారని లోకేశ్ ఆరోపణ
- చెప్పులతో వెంకన్న ఫొటోలు పట్టుకోవడం క్షమించరాని పాపమన్న లోకేశ్
- జగన్‌కు దేవుడంటే భక్తి, భయం లేవని తీవ్ర విమర్శలు

**వార్త సంధ్య, అమరావతి, ఫిబ్రవరి 20 :** వైసీపీ ఎమ్మెల్సీలు శాసనమండలిలో కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి చిత్రపటాలను అవమానించారని, ఇది క్షమించరాని పాపమని ఏపీ మంత్రి నారా లోకేశ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపక్ష నేత జగన్‌కు దేవుడంటే భక్తి, భయం లేవని, హిందువుల మనోభావాలంటే అస్సలు లెక్కేలేదని ఆయన మండిపడ్డారు. తిరుమల లడ్డూ ప్రసాదం కల్తీ అయ్యిందంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన ఆరోపణలకు నిరసనగా వైసీపీ సభ్యులు శుక్రవారం శాసనమండలికి శ్రీవారి చిత్రపటాలతో హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు బూట్లు, చెప్పులతోనే స్వామివారి చిత్రపటాలను పట్టుకుని ప్రదర్శించారని, సభ ముగిశాక వాటిని అక్కడే వదిలేసి వెళ్లారని లోకేశ్ ఆరోపించారు. ఈ ఘటనపై లోకేశ్ తీవ్రంగా స్పందించారు. - మిగతా 2 లో

# దిగ్గజ సంస్థలతో 7 కీలక ఒప్పందాలు

- ఢిల్లీలో ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ కు హాజరైన సీఎం చంద్రబాబు
- ఢిల్లీ ఏఐ సదస్సులో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు
- కృత్రిమ మేధస్సు ద్వారా పోటీతత్వం అంశంపై డబ్ల్యూఈఎఫ్ సమావేశంలో పాల్గొన్న చంద్రబాబు
- ఏపీని ఏఐ-క్వాంటం హబ్‌గా మార్చే దిశగా ప్రణాళికలు
- ఐబీఎం, ఐఐటీ మద్రాస్ సహా ఏడు ప్రపంచ స్థాయి సంస్థలతో కీలక ఒప్పందాలు
- లక్షల మంది యువతకు నైపుణ్యాభివృద్ధి, శిక్షణకు మార్గం
- అమరావతిలో క్వాంటం వ్యాలీ, ఏఐ యూనివర్సిటీ ఏర్పాటుకు చర్యలు
- హాజరైన కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్, డబ్ల్యూఈఎఫ్ సీఈవో బోర్గే బ్రెండే



**వార్త సంధ్య, ఢిల్లీ, ఫిబ్రవరి 20 :** ఆంధ్రప్రదేశ్‌ను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), క్వాంటం టెక్నాలజీ రంగాల్లో ప్రపంచ స్థాయి హబ్‌గా నిలిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఒక భారీ ముందడుగు వేసింది. భవిష్యత్ సాంకేతికతను అందిపుచ్చుకుని, యువతకు ఉజ్వల అవకాశాలు కల్పించడంతో పాటు, ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేసే లక్ష్యంతో ప్రణాళికలు రచిస్తోంది. ఇందులో భాగంగా ఢిల్లీలోని భారత్ మండపం వేదికగా జరిగిన 'ఇండియా-ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ - 2026'లో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సదస్సులో ఐబీఎం, ఐఐటీ మద్రాస్ వంటి ప్రపంచ ప్రఖ్యాత సంస్థలతో ఏడు కీలక అవగాహన ఒప్పందాలు (ఎంవోయూలు) కుదుర్చుకున్నారు. అమరావతిలో క్వాంటం వ్యాలీని ఏర్పాటు చేసి, దానికి జాతీయ, అంతర్జాతీయ గుర్తింపు తీసుకురావడమే - మిగతా 2 లో

# సంపాదకీయం

## పదునెక్కిన బంధం



అంతర్జాతీయంగా అవాంతరాలు ఎదురైన ప్రతి సందర్భంలోనూ మనకు అండగా నిలబడిన ఫ్రాన్స్‌తో మన అనుబంధం మరింత బలపడింది. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమాన్యుయేల్ మెక్రాన్ భారత పర్యటన సందర్భంగా రక్షణ, ఆరోగ్యం, అత్యంతా ధునాతన సాంకేతికత, సంప్రదాయేతర ఇంధన వనరులు, అరుదైన ఖనిజాలు సహా పలు అంశాల్లో ఇరు దేశాలకూ లబ్ధి చేకూర్చే 21 ఒప్పందాలపై మంగళవారం సంతకాలు కావటంతోపాటు ఇప్పుడున్న ద్వైపాక్షిక బంధాన్ని ప్రత్యేక ప్రపంచ స్థాయి వ్యూహాత్మక భాగస్వామ్యానికి విస్తరించుకోవాలని ప్రధాని నరేంద్ర మోదీ, మెక్రాన్‌లు నిర్ణయించటం చరిత్రాత్మకం. పరస్పర గౌరవం, ఇచ్చిపుచ్చుకొనే ధోరణి ఉంటే దేశాల మధ్య స్నేహం చిగురించటం, విస్తరించటం కష్టమేమీ కాదు. కానీ చుట్టూ గడ్డు పరిస్థితులున్నా, అనిశ్చితి ఆవరించినా కూడా ఆ బంధం మరింత దృఢపడటం గొప్ప విషయం. మోదీ అన్నట్టు ఇరు దేశాల మధ్యా దశాబ్దాలుగా ఉన్న 'సరిహద్దులు లేని' చెలిమి వల్లనే ఇదంతా సాధ్యమైంది. 1988లో పోఖ్రాన్‌లో అప్పటి వాజ్‌పేయి నాయకత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం అణుపరీక్ష నిర్వహించినప్పుడు ఏం జరిగిందో అందరికీ గుర్తుంది. అప్పటికే తమ అమ్ములపొదిలో వందల సంఖ్యలో అణుబాంబులు పెట్టుకున్న అమెరికా, బ్రిటన్, చైనా తదితర దేశాలన్నీ మనపై విరుచుకుపడ్డాయి. సుద్దులు చెప్పేందుకు సిద్ధమ య్యాయి. యూరోపియన్ యూనియన్ (ఈయూ) శిఖరాగ్ర సదస్సు ఆంక్షలు విధించేందుకు సిద్ధమైంది. అప్పుడు భారత్‌ను గట్టిగా సమర్థించి, ఆంక్షలు విధించే తీర్మానాన్ని 'వీటో' చేస్తామని ఫ్రాన్స్ హెచ్చరించటంతో అది కాస్తా సద్దుమణిగింది. ఆ తర్వాత కూడా అణు రియాక్టర్ల సాంకేతికత మొదలు అధునాతన ఆయుధాలు అందించటం వరకూ ఆ దేశం మనకెంతో తోడ్పాటునందించింది. ప్రపంచ దేశాలను బతిమాలి, ఒత్తిడి తెచ్చి మూడు దశాబ్దాల క్రితం తానే తీసు కొచ్చిన ప్రపంచీకరణ విధానాలకు హఠాత్తుగా తిలోదకాలిచ్చిన అమెరికా... ఇప్పుడు ఒంటెత్తు పోకడలతో, బెదిరింపులతో, దబాయింపులతో అందరినీ పాదాక్రాంతం చేసుకోవాలని చూస్తోంది. అంతర్జాతీయ దౌత్య సంప్రదాయాలకూ, మర్యాదలకూ ఆ దేశాధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ చెల్లుచీటీ ఇచ్చారు. ఈ కల్లోల స్థితిలో భారత్‌ఫ్రాన్స్‌ల మధ్య ఇప్పుడు కుదిరిన ఒప్పందాలు ఏదోమేర సుస్థిరత ఏర్పడటానికి దోహద పడతాయి. వర్తమాన ప్రపంచ పరిణామాలపై ఇరు దేశాల వైఖరులూ ఒకటే. అన్ని దేశాలూ నిబంధనలకు కట్టుబడి ఉన్నప్పుడే అందరూ సమానంగా అభివృద్ధి సాధించగల మెరుగైన ప్రపంచం ఏర్పడుతుందని రెండు దేశాలూ విశ్వసిస్తాయి. ఇలాంటి సారూప్యతల కారణంగానే ప్రగాఢమైన సాన్నిహిత్యం సాధ్యమైంది. మన రక్షణ కొనుగోళ్లలో రష్యా తర్వాత ఫ్రాన్స్‌దే రెండో స్థానం. ఆ రంగంలో మనం స్వావలంబన సాధించాలనీ, విదేశాలపై ఆధారపడటం తగ్గాలనీ అందరూ కోరుకుంటున్నదే. కానీ ఈలోగా మన భద్రతకూ, రక్షణకూ విశ్వసించదగ్గ భాగస్వాములు ఎంతో అవసరం. రష్యాతోపాటు ఫ్రాన్స్ దాన్ని నెరవేర్చగలుగుతోంది. మన వైమానిక దళానికీ, నావికాదళానికీ మరిన్ని రఫేల్ యుద్ధ విమానాల కోసం మనం ఒప్పందం కుదుర్చుకోగా, వాటిలో కొన్నిటిని ఇక్కడే ఉత్పత్తి చేసేందుకు ఫ్రాన్స్ అంగీకరించింది. అలాగే ఎవరెస్టు శిఖరం కన్నా ఎత్తులో ఎగిరే ఎయిర్‌బస్ హెచ్ 125 హెలికాప్టర్ల తయారీ సైతం మొదలైంది. వాటిని ప్రపంచ వ్యాప్తంగా ఎగుమతి చేస్తామని మోదీ ప్రకటించారు.ప్రపంచం తూర్పు, పడమరలుగా... ఉత్తర, దక్షిణాలుగా విడివడి ఉంది. మనం పాశ్చాత్య దేశాలుగా పిలుచుకునే వాటిలో సైతం భిన్న ధోరణులు కనబడుతున్నాయి. ఇలాంటి ప్రపంచంలో పరస్పర సహకారం, గౌరవం, ఇచ్చిపుచ్చుకునే ధోరణి ఉంటే ఏ రెండు పక్షాల మధ్యనైనా అవగాహన కష్టం కాదని ఇప్పుడు ఫ్రాన్స్‌తో కుదిరిన ఒప్పందాలైనా, ఇంత క్రితం బ్రిటన్, ఈయూలతో కుదిరిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలైనా రుజువు చేశాయి.ఎప్పటికీ ఏకధ్రువ ప్రపంచమే కొనసాగాలనీ, తమ ఆధిపత్యమే శాశ్వతంగా వర్ధిల్లాలనీ, అన్యులెవరూ ఎదగరాదనీ భావిస్తున్న అమెరికా... బహుళ ధ్రువ ప్రపంచం తన కళ్లముందే నిర్మాణమవుతున్న వైనాన్ని ఇకనైనా గ్రహించటం మంచిది.

# దిగ్గజ సంస్థలతో 7 కీలక ఒప్పందాలు

**మొదటిపేజీ తరువాయి –** ఈ ఒప్పందాల ప్రధాన ఉద్దేశం.ఈ ఒప్పందాలు రాష్ట్రంలో ఏఐ, క్వాంటం రంగాల్లో నైపుణ్యాభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు మార్గం సుగమం చేయనున్నాయి. విద్యార్థులు, యువతకు అత్యాధునిక సాంకేతికతలో శిక్షణ ఇవ్వడం, ప్రభుత్వ శాఖల్లో ఏఐ వినియోగాన్ని పెంచడం, తద్వారా పాలనను సులభతరం చేయడంపై ప్రభుత్వం దృష్టి సారించింది.

**ఒప్పందం – 1: యూఎన్‌ఐసీసీతో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్**

ఐక్యరాజ్యసమితికి చెందిన ఇంటర్నేషనల్ కంప్యూటింగ్ సెంటర్ (యూఎన్‌ఐసీసీ)తో రాష్ట్ర ప్రభుత్వం కీలక ఒప్పందం చేసుకుంది. దీని ప్రకారం అమరావతి క్వాంటం వ్యాలీలో ఈ ఏడాది చివరి నాటికి ఒక ఏఐ క్వాంటం నైపుణ్య కేంద్రం (సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్) ఏర్పాటు కానుంది. దీనిని ఒక ఏఐ-క్వాంటం డిజిటల్ ఎంబసీగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ ఒప్పంద కార్యక్రమంలో యూఎన్‌ఐసీసీ డైరెక్టర్ సమీర్ చౌహాన్ పాల్గొన్నారు.

**ఒప్పందం – 2: ఐబీఎంతో లక్ష మందికి శిక్షణ**

ప్రపంచ టెక్ దిగ్గజం ఐబీఎంతో కుదుర్చుకున్న ఒప్పందం ద్వారా రాష్ట్రంలోని లక్ష మంది యువతకు క్వాంటం, ఏఐ, సైబర్ సెక్యూరిటీ రంగాల్లో శిక్షణ ఇవ్వనున్నారు. ఐబీఎం గ్లోబల్ డిజిటల్ లెర్నింగ్ ప్లాట్‌ఫాం ద్వారా పరిశ్రమ అవసరాలకు తగ్గ నైపుణ్యాలను అందించనున్నారు. ఐబీఎం ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ సందీప్ పటేల్, ఇతర ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**ఒప్పందం – 3: నీలిట్‌తో ఏఐ, క్వాంటం యూనివర్సిటీకి ఎంవోయూ**

దక్షిణ భారతదేశంలోనే మొట్టమొదటి ఏఐ, క్వాంటం డీమ్డ్ యూనివర్సిటీని ఏపీలో ఏర్పాటు చేసేందుకు నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఐటీ (నీలిట్)తో ఒప్పందం కుదిరింది. ఈ యూనివర్సిటీకి కేంద్రం నిధులు సమకూర్చనుండగా, రాష్ట్ర ప్రభుత్వం భూమి కేటాయించనుంది. అమరావతిని క్వాంటం కంప్యూటింగ్‌లో జాతీయ హబ్‌గా మార్చడం దీని లక్ష్యం. నీలిట్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ మదన్ మోహన్ త్రిపాఠి ఒప్పందంపై సంతకం చేశారు.

**ఒప్పందం – 4: స్వదేశీ ఏఐ స్టాక్ నిర్మాణం**

రాష్ట్ర స్థాయిలో ఐదు అంచెల స్వదేశీ ఏఐ స్టాక్‌ను నిర్మించేందుకు భారత్ జెన్-నెక్స్ జెన్-ఐబీఎంలతో ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. ఇది ప్రభుత్వ సంస్థలకు సేవలు అందించడంతో పాటు, 22 భారతీయ భాషలను అనుసంధానించే వేదికగా పనిచేస్తుంది.

**ఒప్పందం – 5: కాలిబో ఏఐతో నైపుణ్య బలోపేతం**

రాష్ట్రంలోని 50 ఉన్నత విద్యాసంస్థల్లో ఏఐ, క్వాంటం టెక్నాలజీని బలోపేతం చేసేందుకు కాలిబో ఏఐ సంస్థ ముందుకు వచ్చింది. ఏఐ అకాడెమీ, ఏఐ శాండ్‌బాక్స్, ఇన్నోవేషన్ ల్యాబ్స్ ఏర్పాటు చేసి విద్యార్థులకు, ఫ్యాకల్టీకి శిక్షణ ఇవ్వనున్నారు. ఏఐ ఆధారిత కరిక్యులమ్ రూపకల్పనపై కూడా ఈ ఒప్పందంలో దృష్టి సారించారు.

**ఒప్పందం – 6: వైజర్ సంస్థతో మరో నైపుణ్య కేంద్రం**

అమరావతి క్వాంటం వ్యాలీలో మరో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుకు వైజర్ సంస్థతో ఒప్పందం కుదిరింది. ఈ ఏడాది చివరి నాటికి మూడున్నర లక్షల మందికి, 2027 నాటికి ఆరు లక్షల మందికి ఏఐ-క్వాంటం రంగాల్లో శిక్షణ ఇవ్వాలని వైజర్ సంస్థ లక్ష్యంగా పెట్టుకుంది.

**ఒప్పందం – 7: ఐఐటీ మద్రాస్‌తో ఏఐ ట్యూటర్**

రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల విద్యార్థుల కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత ట్యూటర్‌ను అందుబాటులోకి తీసుకురావడానికి ఐఐటీ మద్రాస్‌తో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. దీని ద్వారా విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాన్ని పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఐఐటీ మద్రాస్ డైరెక్టర్ ప్రొఫెసర్ కామకోటి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ ఒప్పందాలతో ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ టెక్నాలజీకి చిరునామాగా మారనుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# 'ఏఐ' ప్రత్యేక వార్ రూమ్ అవసరం

**మొదటిపేజీ తరువాయి –** ఇప్పుడు సాఫ్ట్‌వేర్ విప్లవం నడుస్తోందన్నారు. ఏఐ రంగంలో భారత్ గ్లోబల్ లీడర్‌గా ఎదగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. భారతీయులు ఎక్కువగా సోషల్ మీడియాను వాడతారని ఆయన వివరించారు. ఏఐ అభివృద్ధి కోసం ప్రత్యేకమైన వార్ రూమ్ ఏర్పాటు చేయాలన్న ఆయన దానికి హైదరాబాద్ ఎంతో అనువైన ప్రదేశమని వివరించారు. ఏఐలో స్టార్టప్‌లను భారత్ ప్రోత్సహించాలని కోరారు. జీఎస్టీ కౌన్సిల్ తరహాలో ఏఐ కౌన్సిల్‌ను ఏర్పాటు చేయాలని ప్రధానిని కోరారు. ఏఐ దుర్వినియోగాన్ని అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సీఎం అభిప్రాయపడ్డారు. హైదరాబాద్ వచ్చి ఏఐ రంగంలో పెట్టుబడి పెట్టాలని టెక్నాలజీ దిగ్గజాలను పిలుపునిచ్చారు.'ఏఐ రంగంలో భారత్ గ్లోబల్ లీడర్‌గా ఎదగాలి. గ్రీన్ ఎనర్జీ, డేటా స్టోరేజ్, అప్లికేషన్స్‌లో మరింత అభివృద్ధి సాధించాల్సిన అవసరం ఉంది. కేంద్ర రాష్ట్రాల్లో ఏఐ అభివృద్ధిని పర్యవేక్షించేందుకు వార్‌రూంను ఏర్పాటు చేయాలి. ఆ రంగంలో మరింత వృద్ధిని సాధించేందుకు వార్‌రూం ఉపయోగపడుతుంది. హైదరాబాద్‌లో ఏఐ వార్ రూం ఏర్పాటు చేసేందుకు అనువైన ప్రదేశం. అంతర్జాతీయ ప్రమాణాలతో ఏఐ యూనివర్సిటీని ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. ఏఐ రంగంలో అగ్రగామిగా ఉండేందుకు జీపీయూ, చిప్స్‌ల తయారీ యూనిట్లను ఏర్పాటు చేయాలి. ఏఐ వల్ల ఉద్యోగాల కోత ప్రభావాన్ని అంచనా వేసేందుకు ఓ వ్యవస్థ ఉండాల్సిన అవసరం ఉందన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.



# అమరావతి క్వాంటం వ్యాలీగా మారుతుంది

**మొదటిపేజీ తరువాయి –** ఆంధ్రప్రదేశ్‌ను టెక్నాలజీ రంగంలో ప్రపంచ పటంలో నిలబెట్టడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు తన దార్శనికతను ఆవిష్కరించారు. సమీప భవిష్యత్తులోనే అమరావతి 'క్వాంటం వ్యాలీ'గా, విశాఖపట్నం 'ఏఐ డేటా హబ్'గా ప్రపంచవ్యాప్త గుర్తింపు పొందుతాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. దేశాన్ని అగ్రస్థానంలో నిలబెట్టాలన్న ప్రధాని మోదీ ఆకాంక్షకు అనుగుణంగా ఆంధ్రప్రదేశ్ తన వంతు పాత్ర పోషిస్తుందని స్పష్టం చేశారు.ఢిల్లీలోని భారత్ మండపంలో వరల్డ్ ఎకనామిక్ ఫోరం నిర్వహిస్తున్న 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్-2026'లో భాగంగా శుక్రవారం జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో చంద్రబాబు పాల్గొన్నారు. 'కృత్రిమ మేధస్సు ద్వారా పోటీతత్వం' అనే అంశంపై జరిగిన ఈ కార్యక్రమంలో కేంద్ర ఐటీ, కమ్యూనికేషన్ల శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్, వరల్డ్ ఎకనామిక్ ఫోరం సీఈఓ బోర్గే బ్రెండేతో కలిసి ఆయన ప్రసంగించారు.ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. "త్వరలోనే అమరావతి క్వాంటం వ్యాలీ గురించి ప్రపంచం అంతా మాట్లాడే రోజు వస్తుంది. కేవలం వినియోగించుకోవడమే కాకుండా, ప్రపంచానికి క్వాంటం కంప్యూటింగ్‌కు సంబంధించిన పరికరాలను తయారు చేసి, ఎగుమతి చేసేలా ఇక్కడ ఒక ప్రత్యేకమైన క్వాంటం ఎకో సిస్టంను రూపొందిస్తున్నాం" అని వివరించారు. గూగుల్ వంటి దిగ్గజ సంస్థల రాకతో విశాఖపట్నం ఒక కీలకమైన ఏఐ డేటా హబ్‌గా మారుతుందని తెలిపారు.పౌరులందరికీ ప్రయోజనం కలిగేలా 'సావరిన్ ఏఐ'ని వినియోగించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని, డీప్ టెక్నాలజీ రంగంలో ఏపీని మరింత ముందుకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఇప్పటికే స్పేస్, డ్రోన్, ఎలక్ట్రానిక్స్, మెడ్‌టెక్ పార్క్ వంటి ప్రత్యేక పారిశ్రామిక క్లస్టర్లు ఉన్నాయని, ఈ రంగాల్లో భారీగా పెట్టుబడులను ఆకర్షించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అద్భుతాలు సాధిస్తుందన్న పూర్తి విశ్వాసం తనకు ఉందని, ఈ సాంకేతికతను అందిపుచ్చుకోవడంలో ఆంధ్రప్రదేశ్ ముందుంటుందని ఆయన పునరుద్ఘాటించారు.



# ఏఐ సమ్మిట్ వద్ద కాంగ్రెస్ నిరసన

**మొదటిపేజీ తరువాయి –** ఈ ఘటనపై తెలంగాణకు చెందిన కేంద్ర మంత్రులు జి. కిషన్ రెడ్డి, బండి సంజయ్ తీవ్రంగా స్పందించారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ దర్శకత్వంలోనే ఈ నిరసన జరిగిందని, ఇది ఆయన చౌకబారు రాజకీయాలకు నిదర్శనమని వారు మండిపడ్డారు.ఈ ఘటనపై కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి సోషల్ మీడియా వేదికగా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "భారత్ ఏఐ సదస్సు ద్వారా స్పష్టమైన, గణనీయమైన ఫలితాలను అందుకుంటున్న తరుణంలో, రాహుల్ గాంధీ చౌకబారు రాజకీయాలు, హేయమైన చర్యలు, సిగ్గుమాలిన ప్రవర్తనను తీవ్రంగా ఖండించాలి. రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు కాంగ్రెస్ కార్యకర్తలు గూండాలు, పోకిరీల్లా చొక్కాలు లేకుండా తిరుగుతూ సదస్సుకు అంతరాయం కలిగించారు. ఇది మన యువతలోని స్ఫూర్తిని, పారిశ్రామిక స్ఫూర్తిని దారుణంగా అవమానించడమే. యువతను ప్రోత్సహించాల్సింది పోయి, రాహుల్ గాంధీ వారిలో నిరాశ, నిస్పృహలను నింపుతున్నారు" అని కిషన్ రెడ్డి విమర్శించారు. రాహుల్ గాంధీ ఏ చర్యలోనూ దేశ ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇవ్వలేదని, ప్రతి వేదికనూ దేశ పురోగతిని కించపరిచేందుకే వాడుకుంటున్నారని ఆరోపించారు.కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సైతం కాంగ్రెస్ ద్వంద్వ వైఖరిని ఎండగట్టారు. "కాంగ్రెస్‌కు పూర్తిగా పిచ్చి పట్టింది. సిగ్గులేని ద్వంద్వ క్రీడ ఇది. ఏఐ సదస్సులో రాహుల్ గాంధీ దర్శకత్వంలో కాంగ్రెస్ గందరగోళం సృష్టిస్తూ చొక్కాలు విప్పి నిరసనల పేరుతో చౌకబారు నాటకాలు ఆడుతోంది" అని ఆయన మండిపడ్డారు. అదే సమయంలో, సదస్సు వేదిక లోపల అదే కాంగ్రెస్ పార్టీకి చెందిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. ప్రపంచంలోని మేధావులను ఒకేచోటకు చేర్చినందుకు ప్రధాని మోదీని అభినందిస్తున్నారని బండి సంజయ్ గుర్తుచేశారు. "ఒకే పార్టీ, రెండు ముఖాలు, సున్నా గౌరవం. ఇది ప్రతిపక్షం తీరు కాదు, దేశాన్ని అవమానించడమే. ఇది రాజకీయ స్కిజోఫ్రెనియా. ప్రపంచ వేదికపై మువ్వన్నెల జెండా రెపరెపలాడుతున్నప్పుడు, గేటు వద్ద ఇలాంటి చౌకబారు రాజకీయాలు చేయకూడదు. ఎల్లప్పుడూ దేశానికే ప్రథమ ప్రాధాన్యత" అని బండి సంజయ్ తన పోస్టులో పేర్కొన్నారు.ప్రధాని మోదీకి, ప్రతిపాదిత భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందానికి వ్యతిరేకంగా ఈ నిరసన నిర్వహించారు. ఈ ఒప్పందం దేశ సార్వభౌమత్వాన్ని దెబ్బతీసేలా ఉందని కాంగ్రెస్ ఆరోపిస్తోంది. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రులు చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా తీవ్ర చర్చకు దారితీశాయి.




# టోల్ ప్లాజాల్లో నగదు చెల్లింపులు బంద్

**మొదటిపేజీ తరువాయి –** ఉంటుంది. ఈ మేరకు రోడ్డు రవాణా మరియు రహదారుల మంత్రిత్వ శాఖ సంకేతాలు ఇచ్చింది.ఎలక్ట్రానిక్ టోల్ కలెక్షన్ వ్యవస్థను మరింత బలోపేతం చేసి, టోలింగ్ ప్రక్రియను అత్యంత సమర్థవంతంగా, పారదర్శకంగా మార్చడమే ఈ ప్రతిపాదన ముఖ్య ఉద్దేశమని ప్రభుత్వం స్పష్టం చేసింది. గత కొన్నేళ్ళుగా ఫాస్టాగ్ వినియోగం అనూహ్యంగా పెరిగింది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 98 శాతానికి పైగా వాహనదారులు ఫాస్టాగ్ ద్వారానే టోల్ చెల్లిస్తున్నారు. ఈ విజయమే నగదు రహిత విధానం వైపు అడుగులు వేయడానికి ప్రభుత్వానికి ఆత్మవిశ్వాసాన్ని ఇచ్చింది. ఫాస్టాగ్‌తో పాటు, దేశంలోని అన్ని టోల్ ప్లాజాల్లో యూపీఐ ద్వారా చెల్లించే సౌకర్యం కూడా అందుబాటులో ఉంది. ఇది ప్రయాణికులకు తక్షణ చెల్లింపునకు మరో మార్గాన్ని అందిస్తోంది.ప్రస్తుతం, వాహనం విండ్‌స్క్రీన్‌పై అతికించిన ఫాస్టాగ్ స్టిక్కర్ ద్వారా టోల్ ప్లాజా వద్ద ఆగకుండానే రుసుము ఆటోమేటిక్‌గా ఖాతా నుంచి కట్ అవుతోంది. ఈ విధానం దేశంలోని అన్ని జాతీయ రహదారులతో పాటు, 100కి పైగా రాష్ట్ర రహదారుల టోల్ ప్లాజాల్లో విజయవంతంగా అమలవుతోంది. ఇప్పటికే ప్రభుత్వం డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకుంటోంది. ఫంక్షనల్ ఫాస్టాగ్ ఉండి కూడా నగదు చెల్లిస్తే రెట్టింపు రుసుము, యూపీఐ ద్వారా చెల్లిస్తే 1.25 రెట్లు రుసుము వసూలు చేస్తున్నారు.తాజా ప్రతిపాదన అమలైతే, టోల్ ప్లాజాల వద్ద వాహనాల రద్దీ, ట్రాఫిక్ జామ్‌లు గణనీయంగా తగ్గుతాయి. ప్రయాణికులకు విలువైన సమయం ఆదా అవుతుంది. టోల్ ఆపరేటర్లకు నిర్వహణ ఖర్చులు తగ్గడంతో పాటు, టోల్ వసూళ్లలో ఆడిట్ నియంత్రణ మరింత సులభతరం అవుతుంది. నగదుపై ఆధారపడటాన్ని పూర్తిగా తగ్గించి, టోలింగ్ వ్యవస్థను 100 శాతం డిజిటలైజ్ చేయడమే లక్ష్యమని జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ తెలిపింది. ఈ ప్రతిపాదనకు ఆమోదముద్ర పడితే, 2026 ఏప్రిల్ నుంచి జాతీయ రహదారులపై ప్రయాణం పూర్తిగా క్యాష్‌లెస్ అనుభవంగా మారనుంది.




# చెప్పులతో వెంకన్న ఫొటోలు పట్టుకోవడం క్షమించరాని పాపం

**మొదటిపేజీ తరువాయి –** "శ్రీవారికి చేసిన మహా పాపం కప్పిపుచ్చుకోవడానికి మహాపరాధం చేశావు జగన్. మీ వైసీపీ ఎమ్మెల్సీలు బూట్లు, చెప్పులతో వెంకటేశ్వర స్వామి చిత్రపటాలు పట్టుకుని మహాపరాధం చేశారు. అంతే కాకుండా, కౌన్సిల్‌లో ప్రదర్శించిన శ్రీవారి ఫొటోలు అక్కడే విసిరేసి వెళ్ళిపోవడం క్షమించరాని పాపం. వెంకన్నతో పెట్టుకోవద్దు జగన్!" అంటూ లోకేశ్ తీవ్రస్థాయిలో హెచ్చరించారు. ఈ మేరకు తన విమర్శలకు ఆధారంగా నారా లోకేశ్ వీడియోను కూడా పంచుకున్నారు.

# ఎన్ని ఆఫర్లు వచ్చినా జీవన్ రెడ్డి పార్టీలోనే ఉన్నారు

**మొదటిపేజీ తరువాయి –** జగిత్యాలలో సీనియర్ నాయకుడు జీవన్ రెడ్డికి రాజకీయంగా ఎన్ని ఆఫర్లు వచ్చినా పార్టీలోనే కొనసాగారని, అలాంటి నాయకుడికి పార్టీలో అవమానం జరగకుండా చూడాలని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. ఎంపీగా, ఎమ్మెల్యేగా టిక్కెట్లు ఇచ్చి పార్టీ ఆయనను ప్రోత్సహించిందని, కానీ పరిస్థితులు అనుకూలించకపోవడం వల్ల ఆయన ఓడిపోయారని అన్నారు. కానీ ఆయన ఎప్పుడూ పార్టీ గీతను దాటలేదని స్పష్టం చేశారు.కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్న సమయంలో కూడా జీవన్ రెడ్డి పార్టీలోనే కొనసాగారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులకు తన అభిప్రాయాన్ని స్పష్టంగా చెబుతానని అన్నారు. మొదటి నుంచి పార్టీలో ఉన్న వారికి అన్యాయం జరగకూడదని అభిప్రాయపడ్డారు. ఈ విషయంలో అధిష్ఠానం చొరవ తీసుకోవాలని అన్నారు.కాగా, తెలంగాణలో రెండు రాజ్యసభ స్థానాలకు త్వరలో ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. బీఆర్ఎస్ ఎంపీ సురేశ్ రెడ్డి, కాంగ్రెస్ ఎంపీ అభిషేక్ సింఘ్వీ పదవీకాలం వచ్చే ఏప్రిల్ నెలలో ముగియనుంది. ఈ నేపథ్యంలో వచ్చే నెల 16న తెలంగాణలో రెండు రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఈ క్రమంలో తనకు అవకాశం ఇవ్వాలని అధిష్ఠానాన్ని కోరేందుకు జగ్గారెడ్డి ఢిల్లీకి చేరుకున్నారు. పార్టీకి చెందిన మరో సీనియర్ నేత వి.హనుమంతరావు కూడా తనకు అవకాశం ఇవ్వాలంటూ ఇప్పటికే అధిష్ఠానానికి లేఖ రాశారు.

# భారత్ తో సంబంధాల్లో కొత్త మలుపు

**మొదటిపేజీ తరువాయి –** ఢిల్లీలోని బంగ్లాదేశ్ రాయబార కార్యాలయం శుక్రవారం నుంచి భారతీయులకు అన్ని రకాల వీసాల మంజూరు సేవలను పునఃప్రారంభించింది. గత రెండు నెలలుగా పూర్తిగా నిలిచిపోయిన ఈ సేవలు ఇప్పుడు మళ్లీ అందుబాటులోకి వచ్చాయి.బంగ్లాదేశ్ నూతన ప్రధానిగా తారిఖ్ రెహమాన్ బాధ్యతలు చేపట్టిన మూడు రోజుల్లోనే ఈ సానుకూల నిర్ణయం తీసుకున్నారు. ఢిల్లీలో వీసా సేవలు ప్రారంభమయ్యాయి. త్వరలో ఢాకాలోని భారత రాయబార కార్యాలయంలో కూడా బంగ్లాదేశ్ నుంచి భారత్ కు వీసాలు జారీ చేసే సేవలు మళ్లీ మొదలవుతాయని బంగ్లాలోని భారత రాయబార కార్యాలయం అధికారి అనిరుద్ధ దాస్ తెలిపారు. మెడికల్, టూరిజం సహా అన్ని రకాల వీసాలు అందుబాటులోకి రానున్నాయి. దీంతో, ఇరు దేశాల మధ్య సంబంధాలు మళ్లీ గాడిన పడే అవకాశం ఉంది.

# నాంపల్లి కోర్టుకు మరోసారి బాంబు బెదిరింపులు

**మొదటిపేజీ తరువాయి –** పేలబోతోందని ఈమెయిల్ ద్వారా బెదిరించారు.వెంటనే కోర్టు సిబ్బంది పోలీసులు, క్విక్ రెస్పాన్స్ టీమ్, ఫైర్ సిబ్బందికి సమాచారం అందించగా నిమిషాల వ్యవధిలోనే వారు కోర్టు వద్దకు చేరుకున్నారు. అప్పటికే అక్కడున్న న్యాయవాదులు, కక్షిదారులను బయటకు పంపించారు. బాంబు, డాగ్ స్క్వాడ్ తో తనిఖీలు నిర్వహించారు.ఈనెల 18వ తేదీ కూడా నాంపల్లి కోర్టుకు బంబు బెదిరింపులు వచ్చాయి. అదే రోజున కరీంనగర్, అనంతపురం, రాజమండ్రి కోర్టులకు కూడా బెదిరింపులు రావడం గమనార్హం. అయితే, ఆయా కోర్టుల్లో నిర్వహించిన తనిఖీల్లో బాంబుల ఆచూకీ లభించలేదు. ఇవన్నీ నకిలీ బెదిరింపులుగా పోలీసులు నిర్ధారించారు.

RNI TGTEL/25/A5065
vaartha sandhya
వార్త సంధ్య
తెలుగు దిన పత్రిక



# జగిత్యాల జిల్లాలో హరితహారంపై విద్యార్థుల అవగాహన..

## కోనాపూర్‌లో మొక్కలు నాటిన వ్యవసాయ కళాశాల విద్యార్థులు



**సారంగాపూర్ మండలం ఫిబ్రవరి 20 (వార్త సంధ్య):** జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం కోనాపూర్ గ్రామంలో, మహాత్మాజ్యోతి బాపూలే తెలంగాణ బీసీ సంక్షేమ గురుకుల మహిళా వ్యవసాయ కళాశాల (కరీంనగర్) విద్యార్థులు రావెపెక్ కార్యక్రమంలో భాగంగా హరితహారంపై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ రైతు వేదిక , గ్రామపంచాయతీ ఆవరణలో స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులతో కలిసి విద్యార్థులు మొక్కలు నాటారు.

**పచ్చదనం ఆవశ్యకతపై అవగాహన:**

గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమం (రూరల్ అగ్రికల్చరల్ వర్క్ ఎక్స్పీరియన్స్ ప్రోగ్రామ్) లో భాగంగా, పర్యావరణ పరిరక్షణ, భూసార పెంపుదల , ఆరోగ్యకరమైన వాతావరణం కోసం మొక్కల పాత్రను విద్యార్థులు రైతులకు వివరించారు. గ్రామంలో పచ్చదనాన్ని పెంచడం, చెట్లను నాటడం ,వాటిని సంరక్షించడంపై ప్రజలకు, రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కోనాపూర్ సర్పంచ్, గ్రామ పంచాయతీ సిబ్బంది, రైతు వేదిక ప్రతినిధులు, స్థానిక రైతులు మహాత్మాజ్యోతి బాపూలే వ్యవసాయ కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు. గ్రామంలోని వివిధ బహిరంగ ప్రదేశాలలో, రోడ్ల పక్కన మొక్కలను నాటడం ద్వారా హరితహారాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

# గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం మరియు అక్షరాభ్యాసం కార్యక్రమం.



**టేకులపల్లి, ప్రతినిధి,ఫిబ్రవరి 20: (వార్త సంధ్య) :** "పోషకాహారం – ప్రాణాధారం" "తల్లి ఆరోగ్యం – శిశు ఆరోగ్యం" "అక్షరాభ్యాసం – అంతులేని ఆరోగ్యం" టేకులపల్లి మండలం ఐ సి డి ఎస్ సెక్టార్ సూపర్వైజర్ కె.అనురాధ ఆధ్వర్యంలో బద్దుతండ గ్రామ పంచాయతీ పరిధిలో అంగన్వాడి కేంద్రం లో గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం మరియు అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బద్దుతండ గ్రామపంచాయతీ సర్పంచ్ బానోత్ నరేష్ మాట్లాడుతూ పోషక విలువలు ఉన్న ఆహారం తీసుకోవాలి ప్రతిరోజు పాలు, గుడ్డు, ఆకుకూరలు, మునగాకు, తోటకూర, పాలకూర తో పాటు, సీజన్లో దొరికే పండ్లు తీసుకోవాలి పండ్లు, చిరుధాన్యాలు, ప్రతి రోజు క్రమం తప్పకుండా తీసుకోవాలి అని తల్లులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్స్ బి.సునీత, బి సుజాత, బి. జ్యోతి, ఆయా బి.మారం, వార్డు మెంబర్ భూక్య జయ తల్లులు పిల్లలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# రేచపల్లికి బస్సు సౌకర్యం పునరుద్ధరించండి

### జగిత్యాల బస్సు డిపో మేనేజర్ కు ఉమ్మడి రేచపల్లి సర్పంచ్ లా విజ్ఞప్తి



**సారంగాపూర్ మండలం (వార్త సంధ్య) ఫిబ్రవరి 20 :** రేచపల్లి గ్రామానికి బస్సు సౌకర్యం గణనీయంగా తగ్గిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రేచపల్లి ఉమ్మడి సర్పంచ్ బాస మహేష్, గడ్డం గంగారాం, మైనేని ప్రమీల, భూక్యా భారతి లు జగిత్యాల బస్సు డిపో మేనేజర్ కు వినతి అందజేశారు. గతంలో రోజుకు రెండు బస్సులు ప్రతి 30 నిమిషాలకు ఒక్క రోజుకు 16 ట్రిప్పులు నడిచినప్పటికీ, ప్రస్తుతం ఉదయం ఒకసారి, సాయంత్రం మరోసారి మాత్రమే బస్సు నడుస్తోందని సర్పంచ్ లు తెలిపారు. విద్యార్థులు, మహిళలు, ఉద్యోగులు, కూలీల దైనందిన ప్రయాణం కష్టసాధ్యమైందని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళల ఉచిత బస్సు ప్రయాణ పథకం ప్రయోజనాలు గ్రామానికి చేరాలంటే తక్షణమే రోజుకు కనీసం రెండు బస్సులు కేటాయించి, ఒక బస్సు ఉదయం 6:00 నుండి రాత్రి 8:00 వరకు నిరంతరంగా నడిపించాలని ఉమ్మడి రేచపల్లి సర్పంచ్ లు వినతి పత్రంలో కోరామని తెలిపారు.

# బస్టాండ్ ను పునరుద్ధరించాలి

### : బీజేపీ మండల అధ్యక్షుడు విజయ్ రెడ్డి



**యాదాద్రి భువనగిరి జిల్లా,ఫిబ్రవరి 20(వార్త సంధ్య) :** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలో ఉన్నటువంటి బస్టాండ్ ను పునరుద్దరిచాలని బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు విజయ్ రెడ్డి ఎంఆర్ఓ కు వినతి పత్రం అందజేశారు , ఈ సందర్బంగా విజయ్ రెడ్డి మాట్లాడుతూ గుండాల మండల ప్రజలు ప్రయాణాలు చేసేటప్పుడు రోడ్ల పక్కన , షాప్ ల ముందు నిలబడడం ,ఎండకు వానకు తడవడం వల్ల ఇబ్బంది పడుతున్నారు. లక్షల ఖర్చు చేసి కూడా నిరూపయోగమైంది , బస్టాండ్ ఉండి కూడా దాన్ని ఉపయోగంలోకి తీసుకురాకపోవడం చాలా బాధాకరమైన విషయం కాబట్టి అతి త్వరలో స్థానిక ఎమ్మెల్యే గారు దీన్ని దృష్టిలో ఉంచుకొని బస్టాండ్ ను పునరుద్ధరించి తగు చర్యలు తీసుకుని ,ఉపయోగంలోకి తీసుకువచ్చి ప్రయాణికులు ఇబ్బంది పడకుండా చూడాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ చెడ నాగయ్య ,మండల ఉపాధ్యక్షులు వెంపటి సురేష్ ,మండల కోశాధికారి నర్సింగోజు పరమేశ్వరి , సీనియర్ నాయకులు మోకు దయాకర్ రెడ్డి , బీజేవైయం మండల అధ్యక్షులు సింగారం సోమరాజు , శక్తి కేంద్రం ఇంచార్జీ కిషోర్ ,ఎర్రగోల్ల నరసింహ ,గొల్లపల్లి సురేష్ , సంగీత , ఆవుల సాయి తేజ , కాళి సుమలత , మహేందర్ ,రాజు , రాకేష్ తదితరులు పాల్గొన్నారు...

# నెమలి గ్రామంలో వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలకు ఎమ్మెల్యే కొలికపూడికి తొలి ఆహ్వానం



**తిరువూరు ఫిబ్రవరి 20 (వార్తసంధ్య) :** గంపలగూడెం మండలం నెమలి గ్రామంలో నిర్వహించనున్న శ్రీ వేణుగోపాల స్వామి వారి బ్రహ్మోత్సవముల కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా గౌరవ శాసనసభ్యులు కొలిక పూడి శ్రీనివాసరావు గారిని ఆహ్వానిస్తూ తొలి ఆహ్వాన పత్రికను నెమలి దేవస్థానం ఈఓ నేల సంధ్య గారు అందజేశారు. బ్రహ్మోత్సవాలను భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించేందుకు దేవస్థానం అధికారులు సన్నా హాలు చేస్తున్నట్లు తెలిపారు. గ్రామ ప్రజల సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు టి. గోపాల చార్యులు గారు, ఆలయ సిబ్బంది మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ ఉత్సవాలు విజయవంతంగా నిర్వహించేందుకు అందరి సహకారం అవసరమని దేవస్థానం అధికారులు కోరారు.

# తిరువూరులో సిపిఐ నాయకులకు ఘన సత్కారం

### రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడిగా దోనేపూడి శంకర్ ఎన్నిక

### ప్రత్యేక ఆహ్వానితునిగా తూము కృష్ణయ్య



**తిరువూరు ఫిబ్రవరి 20 (వార్తసంధ్య ) :** కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర సమితి సమావేశాలు ఈ నెల 16, 17, 18 తేదీలలో కాకినాడ లో మూడు రోజులపాటు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సమావేశాల్లో ఎన్టీఆర్ జిల్లాకు చెందిన సీనియర్ నాయకుడు కామ్రేడ్ దోనేపూడి శంకర్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడిగా ఎన్నిక కావడం జిల్లాకు గర్వకారణమని సిపిఐ తిరువూరు నియోజకవర్గ సమితి పేర్కొంది. జిల్లాలో కమ్యూనిస్టు ఉద్యమాలకు బలమైన పునాది వేసి, గ్రామీణ ప్రాంతాల్లో పేదలు, శ్రమజీవుల సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ పార్టీ బలోపేతానికి విశేష కృషి చేసిన నాయకుడు దోనేపూడి శంకర్ అని నాయకులు కొనియాడారు. రైతులు, కార్మికులు, నిరుద్యోగ యువత సమస్యలపై పలు ఆందోళనలు చేపట్టి ప్రజల విశ్వాసాన్ని సంపాదించిన ఆయనకు రాష్ట్ర స్థాయిలో బాధ్యతలు అప్పగించడం గౌరవప్రదమని తెలిపారు. అదేవిధంగా రాష్ట్ర సమితి సభ్యునిగా ప్రత్యేక ఆహ్వానితునిగా ఎన్నికైన కామ్రేడ్ తూము కృష్ణయ్యకు కూడా హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. జిల్లాలో పార్టీ నిర్మాణానికి కృషి చేసి, పేద ప్రజల సమస్యలపై ఉద్యమాలు నడిపిన నాయకత్వానికి రాష్ట్ర స్థాయిలో అవకాశం కల్పించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తిరువూరులోని సుంకర వీరభద్ర భవన్‌లో ఉన్న సిపిఐ పార్టీ కార్యాలయంలో దోనేపూడి శంకర్, తూము కృష్ణయ్యలకు ఘన సత్కారం నిర్వహించారు. శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి నాయకులు అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో రాష్ట్ర స్థాయిలో పార్టీ బలోపేతానికి మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి నాయకులు బుట్టి రాయ్యప్ప, సిపిఐ తిరువూరు నియోజకవర్గ సమితి కార్యదర్శి షేక్ నాగుల్ మీరా, చిలుకూరి వెంకటేశ్వరరావు, మర్సకట్ల త్యాగరాజు, మాలపాటి ఉదయ్, ఎస్.కే. సుభాని, ముచ్చింతాల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొని హర్షం వ్యక్తం చేశారు.

# నిశ్చితార్థ వేడుకలో పాల్గొన్న పాతూరి వెంకటస్వామి గౌడ్



**దుబ్బాక ప్రతినిధి ఫిబ్రవరి 20 ( వార్త సంధ్య ) :** సిద్దిపేట జిల్లా అక్బర్‌పేట భూంపల్లి మండలంలోని బేగంపేట గ్రామంలో నిర్వహించిన అర్చనసాగర్‌ల నిశ్చితార్థ కార్యక్రమానికి దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్ హాజరై కాబోయే వధూవరులను ఆశీర్వదించారు. బేగంపేట గ్రామ సర్పంచ్ అన్న బోయిన చంద్రశేఖర్ సోదరుడు అన్న బోయిన నర్సింలుయాదమ్మల కుమార్తె అర్చన నిశ్చితార్థ వేడుక ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా వెంకటస్వామి గౌడ్ వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేసి, వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో నిండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన ప్రధాన కార్యదర్శి ఎల్లన్న గారి వంశీచందర్ రెడ్డి, తాళ్లపల్లి గ్రామ సర్పంచ్ నీల ప్రభాకర్, గ్రామ శాఖ అధ్యక్షులు ఉద్దమారి సతీష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భూంపల్లి భీం రావు, మారి దుబ్బరాజు, ఉద్ధమారి ముత్యాలు, పంజా మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాన్ని అన్ని విధాలు అభివృద్ధి చేయడమే లక్ష్యం

### అగ్రహారం తండా సర్పంచ్ నేనావత్ లక్ష్మణ్ నాయక్



**అచ్చంపేట ప్రతినిధి, ఫిబ్రవరి 20 (వార్త సంధ్య):** చారకొండ మండలం అగ్రహారం తండాని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని అగ్రహారం సర్పంచ్ నేనావత్ లక్ష్మణ్ నాయక్ అన్నారు. శుక్రవారం అగ్రహారం తండాలో తాగునీటి పైపులైన్ పనులను భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ వేసవి లో గ్రామంలో తాగునీటి సమస్య రాకుండా ముందస్తుగా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు చెప్పారు. గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు. గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఉమా రవి నాయక్, నాయకులు శ్రీను నాయక్, రఘు, నందిని చందర్, కుమార్,రమేష్ గుబ్బరావ్,దీప్లాల్, రాంలాల్ నాయక్ , మల్లేష్, డీజే రఘు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐలో చేరిన నారాయణరావుపేట ఎస్సీ కాలనీ సర్పంచ్ సరస్వతి

### కండువా కప్పి ఆహ్వానించిన కూనంనేని



**కొత్తగూడెం కార్పొరేషన్ ఫిబ్రవరి 19(వార్త సంధ్య) :** పాల్వంచ మండల పరిధిలోని నారాయణ రావుపేట ఎస్సీ కాలనీ సర్పంచ్ బండా సరస్వతి సిపిఐ పార్టీలో చేరారు. ఆమెకు ఎంఎల్ కూనంనేని సాంబశివరావు శుక్రవారం ఎర్రకండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఇండిపెంటెంట్ అభ్యర్థిగా మొన్నటి గ్రామపంచాయితీ ఎన్నికల్లో 178 ఓట్ల మెజార్టీతో సర్పంచ్గా గెలిచిన సరస్వతి ఎంఎల్ కూనంనేని సాంబశివరావు సారధ్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితురాలై సిపిఐ చేరినట్లు తెలిపారు. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న గ్రామ పంచాయితీ సమగ్రాభివృద్ధి సాధించాలంటే అది సిపిఐతోనే సాధ్యమని ఆమె అన్నారు. అనంతరం ఎంఎల్ఏ మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీలో చేరిన సర్పంచ్ సరస్వతి ప్రజా సమస్యల పరిష్కారం కోసం పాటు పడాలని, పంచాయితీలో ఉన్న ప్రతీ సమస్యను గుర్తించి పరిష్కరించేందుకు కృషి చేయాలని, ప్రజలతో మమేకమై ముందుకు సాగాలని సూచించారు. పాల్వంచ మండల సిపిఐ అనుబంధ రైతు సంఘం అధ్యక్షులు కొంగర అప్పారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ చేరికలో సిపిఐ నాయకులు వాసిరెడ్డి మురళీ, చలిగంటి శ్రీనివాస్, బొర్రా కేశవులు, రాంబాబుతో పాటు తదితరులున్నారు.

# అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించాలి

### ఐటిడిఏ పీఓ బి రాహుల్ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నాగాసీతారాములు



**కొత్తగూడెం కార్పొరేషన్, ఫిబ్రవరి 19 (వార్త సంధ్య) :** ఇటీవల ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలో నిర్వహించిన ఫెడరేషన్ కప్ రెజ్లింగ్ పోటీలలో, అలాగే ఢిల్లీ లో జరిగిన ఖేలో ఇండియా ట్రైబల్ సెకండ్ ఫేజ్ రెజ్లింగ్ పోటీలలో పాల్గొన్న స్థానిక క్రీడాకారులు ప్రతిభ చాటారు. ఏ. వెంకటప్రసాద్ (97 కేజీల విభాగం), కె. నవీన్ (100 కేజీల విభాగం) అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులతో పోటీపడి మెరుగైన ర్యాంకులు సాధించి ఖేలో ఇండియా జాతీయ ఛాంపియన్ షిప్ కు ఎంపికయ్యారు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులు జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కాశి హుస్సేన్ ఆధ్వర్యంలో ఇంటిగ్రేటెడ్ ట్రైబల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ పీఓ బి. రాహుల్ మరియు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి, జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు నాగాసీతారాములను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిని అభినందించిన వారు మాట్లాడుతూ జాతీయ స్థాయి పోటీల్లో పతకాలు సాధించి అంతర్జాతీయ పోటీల్లో కూడా ప్రతిభ కనబరిచి జిల్లాకు పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. యువత చదువుతో పాటు క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలని, ప్రతిభావంతులైన క్రీడాకారులకు అవసరమైన ప్రోత్సాహం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు, జిల్లా టైక్వాండో అసోసియేషన్ ప్రతినిధి ఇ. మొగిలి, సుదర్శన్ తదితర క్రీడాకారులు పాల్గొన్నారు.

# హ్యూమన్ రైట్స్ తిరువూరు మండల ప్రసిడెంట్‌గా సిరికొండ నాగేశ్వరరావు (అభి) నియామకం




**తిరువూరు ఫిబ్రవరి 20 (వార్తసంధ్య ) :** ఎన్టీఆర్ జిల్లా తిరువూరుకు చెందిన పరిపూర్ణ బాలబాలికల ఆశ్రమం నిర్వాహకులు సిరికొండ నాగేశ్వరరావు (అభి) ను ఎంఆర్ హ్యూమన్ రైట్స్ యాంటి కరప్షన్ అసోసియేషన్ తిరువూరు మండల ప్రసిడెంట్‌గా నియమించారు. ఈ నియామకాన్ని సంస్థ జాతీయ అధ్యక్షులు గుండారెడ్డి మల్లికార్జునరెడ్డి మరియు జాతీయ బోర్డు ఆఫ్ డైరెక్టర్ రొడ్డా తిరుపతయ్య అధికారికంగా ప్రకటించారు. సామాజిక సేవలో చురుకైన పాత్ర పోషిస్తూ, అనాథ చిన్నారుల సంరక్షణలో ముందుండే వ్యక్తిగా పేరుగాంచిన నాగేశ్వరరావుకు ఈ పదవి రావడం తిరువూరు ప్రాంతానికి గర్వకారణంగా మారింది. పరిపూర్ణ బాలబాలికల ఆశ్రమం ద్వారా అనేక చిన్నారులకు ఆశ్రయం, విద్యా సహాయం, ఆహారం, వైద్య సహాయం అందిస్తూ సమాజంలో తనదైన గుర్తింపు సాధించాడు. సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ, మహిళల హక్కుల పరిరక్షణ, బాలల సంక్షేమం, అవినీతి వ్యతిరేక పోరాటం, సామాజిక న్యాయం సాధనలో నాగేశ్వరరావు మరింత చురుకైన పాత్ర పోషిస్తారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో చట్టపరమైన అవగాహన పెంపొందించడం, అన్యాయానికి గురైన వారికి న్యాయ సహాయం అందించడం, అవినీతి ఘటనలపై చట్టబద్ధంగా పోరాటం చేయడం వంటి కార్యక్రమాలను మండల స్థాయిలో బలోపేతం చేయనున్నట్లు వెల్లడించారు. దేశవ్యాప్తంగా మానవ హక్కుల పరిరక్షణ కోసం కృషి చేస్తున్న సంస్థ, ప్రజల్లో చట్టాలపై అవగాహన పెంపొందించడం మరియు బాధితులకు న్యాయ పరిరక్షణ అందించడాన్ని ప్రధాన లక్ష్యంగా కొనసాగిస్తోంది. ఈ సందర్భంగా సంస్థ సభ్యులు, స్థానిక నాయకులు అభినందనలు తెలిపారు. సమాజంలో న్యాయం, సమానత్వం, అవినీతి రహిత వ్యవస్థ కోసం యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు

# నూతన మున్సిపల్ చైర్మన్ను సమత వెంకట్ రెడ్డి సన్మానించి అభినందనలు తెలిపిన విలేకరులు





**చేవెళ్ల, ఫిబ్రవరి 20 (వార్త సంధ్య):** చేవెళ్ల మున్సిపల్ ఎన్నికలలో విజయభేరి మోగించి ప్రమాణ స్వీకార అనంతరం మున్సిపల్ కార్యాలయంలో నూతన మున్సిపల్ చైర్మన్ దేవర సమతా వెంకట్ రెడ్డి, కౌన్సిలర్ శైలజ ఆగిరెడ్డి, మనీషా అనంత్ రెడ్డి లను,పూల బొకేలతో ఘనంగా సత్కరించి సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దేవర వెంకట్ రెడ్డి,బండారు ఆగిరెడ్డి మాట్లాడుతూ అన్ని వర్గాలను కలుపుకొని అన్ని పార్టీలను కలుపుకొని సమన్వయంతో పనిచేసి మున్సిపాలిటీని అభివృద్ధి చేసి, ఒక ఆదర్శవంతమైన మున్సిపాలిటీగా చేవెళ్ల మున్సిపాలిటీని తీర్చిదిద్దాలని, తరతమ భేద భావాలు లేకుండా అన్ని వార్డులను అభివృద్ధి చేయాలని ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా చైర్మన్ వైస్ చైర్మన్ కౌన్సిలర్ల పనితీరు కొనసాగాలని ఆకాంక్షించారు.

# అండర్-19 వరల్డ్ కప్ క్రీడాకారుడు ఆరోన్ జార్జ్‌కు గౌతమ్ వరల్డ్ స్కూల్‌లో ఘన సన్మానం



**ఎల్బీనగర్ ప్రతినిధి, ఫిబ్రవరి 20 (వార్త సంధ్య):** అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన ఐసిసి అండర్-19 వరల్డ్ కప్‌లో ప్రతిభ కనబరచి ప్రత్యేక గుర్తింపు పొందిన యువ క్రికెటర్, గౌతమ్ వరల్డ్ స్కూల్ పూర్వ విద్యార్థి ఆరోన్ జార్జ్‌కు ఆయన విద్యాసంస్థ ఘన సన్మానం నిర్వహించింది. పాఠశాల ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో గౌతమ్ వరల్డ్ స్కూల్ చైర్మన్ ఎం. వెంకటనారాయణ ఆరోన్ జార్జ్‌కు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా డైరెక్టర్లు ఎం.ఎస్.సి. శ్రీకాంత్, ఎం. భరత్, డీన్ పద్మలత, ప్రిన్సిపల్ ప్రత్యూష గోబినాథ్ పాల్గొని తమ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో కోచ్ సముద్రాల రామ్ మోహన్ రావు కూడా పాల్గొన్నారు. ఆరోన్ జార్జ్ విజయంలో ఆయన మార్గదర్శనం కీలక పాత్ర పోషించిందని పాఠశాల యాజమాన్యం పేర్కొంది. విద్యతో పాటు క్రీడల్లోనూ రాణిస్తూ దేశానికి గర్వకారణంగా నిలుస్తున్న ఆరోన్ జార్జ్ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని గౌతమ్ వరల్డ్ స్కూల్ కుటుంబ సభ్యులు ఆకాంక్షించారు.

# శ్రీరామ్ చిట్స్ నూతన బ్రాంచ్ ప్రారంభం



**హయత్‌నగర్ ప్రతినిధి, వార్తా సంధ్య, ఫిబ్రవరి 20:** మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్ డివిజన్, గాయత్రి నగర్ లో కెనరా బ్యాంకు పైన శ్రీరామ్ చిట్స్, లైఫ్ ఇన్సూ రెన్సు ప్రైవేట్ లిమిటెడ్ వారి కార్యా లయన్ని ముఖ్య అతిథిగా వైస్ ప్రెసి డెంట్, హెడ్ ఆఫీస్ హైదరాబాద్ జె. భాస్కర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ బ్రాంచ్ సిటీలో నలభై వ బ్రాంచ్ అని అన్నారు. శ్రీరామ్ చిట్స్ అనేది ప్రజల నమ్మకానికి వారధి లాంటిదని, ఎన్నో సంవత్సరాల నుండి ప్రజల మన్నికను పొందుతున్నామని పేర్కొన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో అత్యున్నత మార్కులతో, రాష్ట్రస్థాయిలో స్టేట్ ఫస్ట్ పొందిన విద్యార్థికి 5 లక్షల రూపాయల నగదు బహుమానం, రెండవ స్థానాన్ని పొందిన వారికి మూడు లక్షల రూపాయల నగదు బహుమానం, ప్రతి జిల్లా టాపర్ కు రెండు లక్షల నగదు బహుమానం, 119 నియోజకవర్గాలలో ప్రతి నియోజకవర్గ టాపర్ కు లక్ష రూపాయల నగదు బహుమానం, 612 మండలాల్లో ప్రథమ స్థానాన్ని పొందిన ప్రతి విద్యార్థికి పదివేల రూపాయల నగదు బహుమానం అందజేస్తామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పాఠశాలలో 2026 బోర్డు పరీక్షలు రాసే విద్యార్థులకు మాత్రమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్. మురళి డిప్యూటీ జనరల్ మేనేజర్, ఏ. కృష్ణారెడ్డి డివిజనల్ మేనేజర్, వై. మల్లికార్జున్ బ్రాంచ్ మేనేజర్, సిబ్బంది, స్నేహితులు, బంధువులు తదితరులు పాల్గొన్నారు.

## మద్రాసు ఫిల్టర్ కాఫీ ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథులుగా
## పాల్గొన్న తాజా మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి



**హయత్‌నగర్ ప్రతినిధి,వార్త సంధ్య, ఫిబ్రవరి 20:** హయత్ నగర్ ఇంజాపూర్ ప్రధాన రోడ్ మార్గంలో నూతనంగా ఏర్పాటు చేసిన మద్రాసు ఫిల్టర్ కాఫీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్థానిక తాజా మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, యువ పారిశ్రామిక వేత్తలు స్వయం ఉపాధి దిశగా ముందుకు రావడం ఆనందదాయకమని పేర్కొన్నారు. ఇలాంటి వ్యాపార సంస్థలు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే కాకుండా ప్రాంతీయ ఆర్థికాభివృద్ధికి దోహదపడతాయని అన్నారు. హయత్ నగర్ ప్రాంతం వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో కొత్త వ్యాపార సంస్థలు ప్రారంభమవడం అభినందనీయమని, వ్యాపారం మరింత అభివృద్ధి చెంది మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించాలని ఆకాంక్షించారు. దుకాణ నిర్వాహకులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజలు కూడా స్థానిక వ్యాపారాలను ప్రోత్సహించాలని కోరారు,ఈ కార్యక్రమం లో బీజేపీ సీనియర్ నాయకులు సంఘీ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## నిధులు మంజూరుకు సహకరించినందుకు
## పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ కి కృతజ్ఞతలు
## - తాజా మాజీ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి



**హయత్‌నగర్ ప్రతినిధి,వార్త సంధ్య, ఫిబ్రవరి 20:** మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ షామీర్పేట్ లోని వారి నివాసంలో బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ తాజా మాజీ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి మరియు హయత్ నగర్ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి మరియు పార్టీ డివిజన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రావు కలిసి డివిజన్ అభివృద్ధికి కొరకు అత్యధికంగా నిధుల మంజూరుకు సహకరించినందుకు మరియు పార్లమెంట్ సభ్యులుగా రెండు సంవత్సరాలు పూర్తి చేసుకోబోతున్న సందర్భంగా శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది .ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ అభివృద్ధికి మరియు సమస్యల పరిష్కారానికి సహకరించినందుకు మరియు పలు కాలనీలలో అభివృద్ధికి నిధులు మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఎం.పీ ని కోరడం జరిగింది.స్పందించిన ఎం.పీ అతి తొందరలోనే డివిజన్ అభివృద్ధికి మరియు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు పవన్ రెడ్డి సీనియర్ నాయకులు రవిశంకర్, బీజేవైఎం అధ్యక్షులు సురేష్ కుమార్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టరేట్ అందుకున్న కిన్నెర మొగులయ్యకు సన్మానం




**హయత్‌నగర్ ప్రతినిధి,వార్త సంధ్య, ఫిబ్రవరి 20:** అరుదైన కళాకారుడికి అభినందనలు : వనస్థలిపురం ఇన్ స్పెక్టర్ మహేశ్ 'తెలంగాణ సంస్కృతిలో అరుదైన కళగా పేరొందిన 12 మెట్ల కిన్నెర గానాన్ని ప్రపంచానికి చాటిన గొప్ప కళాకారుడు పద్మశ్రీ దర్శనం మొగులయ్య' అని వనస్థలిపురం పోలీస్ ఇన్ స్పెక్టర్ టి. మహేశ్ అన్నారు. అంతరించి పోతున్న కళను తన ప్రదర్శనల ద్వారా వెలుగులోకి తెచ్చిన మొగులయ్యకు ఇటీవల చెన్నైలోని 'గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ' గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసింది. ఈ నేపథ్యంలో శుక్రవారం వనస్థలిపురం పీఎస్ కు వచ్చి ఇన్ స్పెక్టర్ మహేశ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. సీఐ మొగులయ్యను శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. కళారంగంలో వారి కృషి రాష్ట్రానికి , దేశానికి గౌరవాన్ని తీసుకువచ్చిందని ఇన్ స్పెక్టర్ టి. మహేశ్ ప్రశంసించారు.

## నానో టెక్నాలజీ పరిజ్ఞానంపై
## ప్రపంచవ్యాప్తంగా విస్తృత పరిశోధనలు

**చుంగ్-ఆంగ్ విశ్వ విద్యాలయం బ్రెయిన్ పూల్ సైంటిస్ట్, డాక్టర్ గంగరాజు**



**తాడేపల్లిగూడెం, ఫిబ్రవరి 20 (వార్త సంధ్య) :** తాడేపల్లిగూడెం..నానో టెక్నాలజీ పరిజ్ఞానంపై ప్రపంచ వ్యాప్తంగా విస్తృత పరిశోధనలు జరుగుతున్నాయని దక్షిణ కొరియాలోని చుంగ్-ఆంగ్ విశ్వ విద్యాలయం బ్రెయిన్ పూల్ సైంటిస్ట్ డాక్టర్ గెడ్డా గంగరాజు తెలిపారు. నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆంధ్ర ప్రదేశ్ (ఏపీ నిట్) లోని కెమికల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో గ్రీన్ సింథసిస్ ఆఫ్ నానో మెటీరియల్స్ ఫర్ బయోమెడికల్ అండ్ ఎన్విరాన్మెంటల్ అప్లికేషన్స్ అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.



ఈ కార్యక్రమానికి కెమికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ వినోత్ కుమార్ రాజా అధ్యక్షత వహించారు. ముఖ్య అతిధి డాక్టర్ గంగరాజు మాట్లాడుతూ పర్యావరణానికి హాని కలగకుండా సహజ వనరులను ఉపయోగించి నానో పదార్థాలను తయారు చేసే విధానాన్నే గ్రీన్ సింథసిస్ అంటారని తెలిపారు. ఈ గ్రీన్ సింథసిస్ ద్వారా తయారైన నానోకణాలు శరీరానికి పెద్దగా హాని కలిగించవని చెప్పారు. ఈ గ్రీన్ సింథసిస్ పద్ధతి పర్యావరణ పరిరక్షణతో పాటు సమర్థవంతమైన జీవవైద్య పరిష్కారాలను చూపించే భవిష్యత్తు సాంకేతికతగా గుర్తించబడుతుందని వివరించారు. కెమికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ వినోత్ కుమార్ రాజా మాట్లాడుతూ ఇటువంటి నిపుణుల కార్యక్రమాలు విద్యార్థుల ఉన్నతికి ఎంతగానో దోహదపడతాయని చెప్పారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం ముఖ్య అతిధి డాక్టర్ గంగరాజుని సాలువ, జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు. ముందుగా విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆచార్యులు డాక్టర్ కుల్దీప్ రాయ్, డాక్టర్ సుశాంత్ బెహరా తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ గాయత్రి మాత దేవాలయం యంత్ర హోమం,
## విగ్రహ ప్రతిష్ఠ ఉత్సవాలు ఘనంగా ప్రారంభం





**దుబ్బాక ప్రతినిధి ఫిబ్రవరి 20 (వార్త సంధ్య ):** సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం పరిధిలోని రామక్కపేట, ధర్మాజీపేట, చౌదరిపల్లి శివారులో ఆకారం రోడ్డులో నూతనంగా నిర్మితమైన శ్రీ గాయత్రి మాత దేవాలయంలో యంత్ర హోమం, విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాలు వైభవంగా కొనసాగుతున్నాయి. వేద పండితులు, పూజారుల ఆధ్వర్యంలో ప్రత్యేక హోమాలు, పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. గాయత్రి మాత విగ్రహ ప్రతిష్ఠ ఉత్సవాలు ఈరోజు నుంచి ఫిబ్రవరి 22, ఆదివారం వరకు కొనసాగనున్నాయి. చివరి రోజు యజ్ఞ హోమాలు, ప్రత్యేక పూజలు, అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించనున్నారు. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆలయ కమిటీ సభ్యుడు సుంకోజీ మనోజ్ కుమార్ కోరారు. అనంతరం, లచ్చపేట గ్రామానికి చెందిన సింది రాజేశ్వర్ తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఆలయానికి గుడి గంటను భక్తిశ్రద్ధలతో సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సభ్యులు, గురుస్వాములు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# చట్నీస్ హోటల్‌లో పేలుడు

**ముగ్గురు సిబ్బందికి తీవ్ర గాయాలు,**

**భద్రతపై ప్రశ్నలు**

**ఎల్బీనగర్ పరిధిలో చట్నీస్ హోటల్‌లో జరిగిన పేలుడు ఘటనలో ముగ్గురు సిబ్బందికి తీవ్ర గాయాలు.**

**భద్రతా ప్రమాణాలు, యాజమాన్య నిర్లక్ష్యంపై విమర్శలు వెల్లువ**








**ఎల్బీనగర్ ప్రతినిధి, ఫిబ్రవరి 20 (వార్త సంధ్య):** ఎల్బీనగర్ పరిధిలోని చట్నీస్ హోటల్‌లో శుక్రవారం భారీ పేలుడు సంభవించి ముగ్గురు సిబ్బందికి తీవ్ర గాయాలు కావడంతో ప్రాంతంలో కలకలం రేగింది. పేలుడు సంభవించగానే హోటల్‌లో ఉన్న కస్టమర్లు భయాందోళనతో బయటకు పరుగులు తీశారు. గాయపడిన సిబ్బందిని హుటాహుటిన సమీప ప్రైవేట్ ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం. ఈ ఘటనను యాజమాన్యం గుట్టుచప్పుడు కాకుండా కప్పిపుచ్చే ప్రయత్నం చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. తీవ్రంగా గాయపడిన ముగ్గురు సిబ్బందిని అధికారులకు సమాచారం ఇవ్వకుండా నేరుగా ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించినట్టు స్థానికులు చెబుతున్నారు. స్థానికుల ప్రకారం హోటల్‌లో సరైన భద్రతా ప్రమాణాలు పాటించలేదని ఆరోపణలు ఉన్నాయి. అత్యవసర పరిస్థితుల్లో వినియోగించాల్సిన ఎగ్జిట్ డోర్ వంటి భద్రతా ఏర్పాట్లు కనిపించకపోవడం ఆందోళన కలిగిస్తోంది. అలాగే ఫైర్ సేఫ్టీ నిబంధనలు అమలు చేస్తున్నట్టు ఎక్కడా ఆధారాలు కనిపించలేదని ప్రత్యక్ష సాక్షులు పేర్కొన్నారు. హోటల్ యాజమాన్యం నిర్లక్ష్యం మరియు సంబంధిత అధికారుల పర్యవేక్షణ లోపమే ఈ ప్రమాదానికి కారణమై ఉండొచ్చని స్థానికులు విమర్శిస్తున్నారు. చిన్న పేలుడే ఇంతటి భయాందోళనకు దారి తీస్తే, భవిష్యత్తులో పెద్ద ప్రమాదం జరిగితే ప్రాణనష్టం సంభవించే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ పనిచేస్తున్న సిబ్బంది ఇతర ప్రాంతాల నుంచి వచ్చి ఉపాధి పొందుతున్నవారని, వారి భద్రతపై యాజమాన్యం సరైన చర్యలు తీసుకోవడం లేదని ఆరోపణలు ఉన్నాయి. ఈ ఘటనపై ప్రభుత్వం మరియు సంబంధిత అధికారులు వెంటనే విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు, హోటల్ సిబ్బంది డిమాండ్ చేస్తున్నారు. ఈ ఘటన సంబంధించిన పూర్తి వివరాలు అధికారుల తనిఖీ లో బహిర్గతం కానున్నాయి.

## శ్రీశ్రీశ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో మహా సంప్రోక్షణ..

**స్వామివారి సేవలో తరించిన మాజీమంత్రి పెద్దిరెడ్డి కుటుంబం..**



**అన్నమయ్య జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 20 – ( వార్త సంధ్య ) : మదనపల్లి :–** పుంగనూరు నియోజకవర్గ పరిధిలోని పులిచెర్ల మండల కేంద్రమైన మంగళంపేట గ్రామం లో వెలసిన శ్రీశ్రీశ్రీ శ్రీదేవి భూదేవి సమేత ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో మహా సంప్రోక్షణ కార్యక్రమం గ్రామస్తుల ఐక్యతలో కనివిని ఎరుగని రీతిలో జరిగింది. ఫిబ్రవరి 20 నుండి మార్చి 02 వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. అంకురార్పణతో ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు నేటితో ముగిసాయి. ఈ నెల 17 నుండి నుండి ప్రారంభమైన మహా సంప్రోక్షణ కార్యక్రమాలు శుక్రవారం ముగిసాయి. ఈ సందర్భంగా పలు వైదిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆగమ సలహాదారులు శ్రీ శ్రీనివాస చార్యులు, డిప్యూటీ ఈవో శ్రీమతి వి. ఆర్.శాంతి, ఏఈవో శ్రీ ఏబీ నారాయణ చౌదరి, ఈఈ శ్రీ మల్లికార్జున ప్రసాద్, సూపరిం టెండెంట్ నాగేంద్ర ప్రసాద్, ఆలయ ఇన్స్పెక్టర్ పి. రాహుల్, ఆలయ అర్చకులు, సిబ్బంది, విరివిగా భక్తులు పాల్గొన్నారు. ఫిబ్రవరి 20 నుండి మార్చి 02 వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు జరగనున్నాయని ఆలయ వేద పండితులు తెలిపారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా 20వ తేదీ శుక్రవారం సాయంత్రం 06.00 గం.లకు అంకురార్పణతో బ్రహ్మోత్సవాలు ప్రారంభం అయ్యాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ప్రతిరోజు ఉదయం 08.00 గం.ల నుండి 09.00 గం.లకు, సాయంత్రం 06.00 గం.ల నుండి 08.00 గం.ల వరకు వాహన సేవలు జరుగనున్నాయి. 21వ తేదీ శనివారం ఉదయం 08.00 గం.లకు ధ్వజారోహణం చేపడుతారు. అదేరోజు సాయంత్రం 06.00 గం.లకు స్వామి వారు పెద్ద శేష వాహనంపై విహరించనున్నారు.

### వాహన సేవల వివరాలు..

ఫిబ్రవరి 22వ తేదీ ఉదయం చిన్న శేష వాహనం, సాయంత్రం హంస వాహనం, 23వ తేదీ ఉదయం ముత్యపు పందిరి వాహనం, సాయంత్రం సింహ వాహనం, 24వ తేదీ ఉదయం కల్పవృక్ష వాహనం, సాయంత్రం హనుమంత వాహనం, 25వ తేదీ ఉదయం సర్వభూపాల వాహనం, సాయంత్రం 06.00 గం.లకు కల్యాణోత్సవం, రాత్రి 08.00 గం.లకు గరుడ సేవ, 26వ తేదీ ఉదయం సూర్యప్రభ వాహనం, సాయంత్రం చంద్ర ప్రభ వాహనం, 27వ తేదీ ఉదయం మోహినీ ఉత్సవం, సాయంత్రం గజ వాహనం, 28వ తేదీ ఉదయం 08.00 గం.లకు రథోత్సవం, సాయంత్రం అశ్వవాహనం, మార్చి 01వ తేదీన ఉదయం 11.00 గం.లకు చక్ర స్నానం, రాత్రి 07.00 గం.లకు ధ్వజావరోహణం, మార్చి 02వ తేదీ ఉదయం 09.00 గం.లకు పుష్పయాగ మహోత్సవం చేపడుతారు. బ్రహ్మోత్సవాల నేపథ్యంలో టీటీడీ విస్తృత ఏర్పాట్లు చేపట్టింది. అందులో భాగంగా, తాగునీరు, అన్నప్రసాదాలు, చలువ పందిళ్లు, విద్యుత్, పుష్ప అలంకరణలు, ఆకట్టుకునేలా సాంస్కృతిక కార్యక్రమాలు జరగనున్నాయి. ఇక పోతే శుక్రవారం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, రాష్ట్ర మాజీ మంత్రి, ఉమ్మడి జిల్లాల రీజనల్ కో ఆర్డినేటర్, పుంగనూరు శాసనసభ్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, స్వర్ణలతమ్మ దంపతులు వాళ్ల తనయుడు లోక్ సభ ప్యానల్ స్పీకర్, రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి లు స్వామి వారి మహా సంప్రోక్షణ కార్యక్రమానికి మండల వైసీపీ నేతలు ఆహ్వానం మేరకు తరలొచ్చారు. ఆలయం వద్దకు విచ్చేసిన వీరిని ఆలయ గౌరవ మర్యాదలతో పూర్ణ కుంభాలతో, కలిశాలతో శిరస్సుపై పుష్పాలను చేతబట్టి ఆలయ వేద పండితుల మంత్రోచ్ఛారణ మధ్య ప్రదక్షిణానంతరం స్వామి వారి దర్శన భాగ్యాన్ని ఆలయ అధికారులు ఏర్పాటు చేశారు. అధికారులు ఏర్పాటు చేసిన గూండా వెళ్లి స్వామివారిని దర్శించుకుని వివిధ పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం వేద పండితులచే ఆశీర్వచనం స్వీకరించారు. ఆలయ అధికారులు తీర్థప్రసాదాలను అందజేసి స్వామివారి ప్రతిమను, ఉత్తరియం, అమ్మవారి వస్త్రాన్ని కప్పి సన్మానించారు. స్వామివారి ఆశీస్సులు పొందుతూ, ఆలయ అభివృద్ధి కార్యక్రమాలకు తమ మద్దతు కొనసాగుతుందని తెలిపారు. భక్తుల సమక్షంలో వేద పండితుల మంత్ర ఘోషణ మధ్య స్వామి వారి మహోత్సవం వైభవంగా నిర్వహించారు. స్వామివారి కృపతో ప్రజలందరికీ ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు. సకాలంలో వర్షాలు బాగా కురిసి రైతన్నలు పండించిన పంటలు చేతికొచ్చి అన్ని విధాలవాల రైతులను లాభాల బాటలో నడపాలని వేడుకున్నట్టు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు.

## అరుదైన కళాకారుడికి అభినందనలు : ఎల్.బి.నగర్ ఇన్‌స్పెక్టర్



**హయత్‌నగర్ ప్రతినిధి,వార్త సంధ్య, ఫిబ్రవరి 20:** 'తెలంగాణ సంస్కృతిలో అరుదైన కళగా పేరొందిన 12 మెట్ల కిన్నెర గానాన్ని ప్రపంచానికి చాటిన గొప్ప కళాకారుడు పద్మశ్రీ దర్శనం మొగులయ్య' అని ఎల్బీనగర్ పోలీస్ ఇన్ స్పెక్టర్ అన్నారు. అంతరించి పోతున్న కళను తన ప్రదర్శనల ద్వారా వెలుగులోకి తెచ్చిన మొగులయ్యకు ఇటీవల చెన్నైలోని 'గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ' గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసింది. ఈ నేపథ్యంలో శుక్రవారం ఎల్బీనగర్ పీఎస్ కు వచ్చి ఇన్ స్పెక్టర్ మర్యాదపూర్వకంగా కలిశారు. సీఐ మొగులయ్యను శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. కళారంగంలో వారి కృషి రాష్ట్రానికి , దేశానికి గౌరవాన్ని తీసుకువచ్చిందని ఇన్ స్పెక్టర్ ప్రశంసించారు.

## స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కాలేజిలో
## జాతీయ స్థాయి హ్యాకథాన్ విజన్ పోస్టర్ విడుదల



**నరసాపురం, ఫిబ్రవరి 20 (వార్త సంధ్య) :** నరసాపురం మండలం సీతారాంపురం గ్రామంలోని స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కళాశాలలోని కంప్యూటరు సైన్స్ అండ్ ఇంజనీరింగ్ అలాగే సైబర్ సెక్యూరిటీ, బిజినెస్ సిస్టమ్ మరియు ఆక్వా ఫౌండేషన్, హైదరాబాద్ వారిచే సంయుక్తంగా నిర్వహిస్తున్న ప్రతిష్టాత్మకంగా "జాతీయ స్థాయి టెక్నికల్ హ్యాక థాన్ 2026" సంబందించిన పోస్టర్ ను కళాశాల మ్యానేజ్మెంట్ మరియు అతిథులు శుక్రవారం ఘనంగా విడుదల చేశారు. ఈ హ్యాకథాన్ మార్చి 6వ తేదీ నుండి 7 వ తేదీ వరకు నిర్వహించబడునని తెలిపారు అగ్రిటెక్, హెల్త్ టెక్, ఫిన్ టెక్, స్పేస్ టెక్, తదితర అంశాల పై పోటీలు నిర్వహించబడతాయని ఈ పోటీలలో విజేతలకు మొత్తం లక్ష రూపాయల నగదు బాహుమతులతో పాటు, ప్రముఖ ఐటీ కంపనీలలో ఇంటర్న్ షిప్ లో అవకాశాలు కల్పించబడతాయని దేశ వ్యాప్తంగా వివిద రాష్ట్రాల నుండి వందలాది ఇంజనీరింగ్ విద్యార్థులు ఈ పోటీలో పాల్గొంటారని అంచన. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ . కె వి సత్యనారయాణ మాట్లాడుతూ విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకను వెలికి తీసేందుకు మరియు అత్యదునిక సాంకేతిక పరిజ్ఞానంతో సమాజక సమస్యలకు పరిష్కారాలు కనుగొనేందుకు ఈ హ్యాక థాన్ ఒక అద్భుతమైన వేధిక అని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ . కె.వి. సత్యనారాయణ, కోశాదీకారి . కె. వెంకటేశ్వర స్వామి, డైరెక్టర్ శ్రీ అడ్డాల శ్రీహరి, కళాశాల ప్రిన్సిపల్ డా. ఎన్. సురేష్ కుమార్, వైస్ ప్రిన్సిపల్ డా. ఎ. గోపిచంద్, సిఎస్ ఈ డిపార్ట్మెంట్ విభాగదీపతులు డా.వి. శ్రీనివాసులు, డా. బి.పి.ఎన్. మధు కుమార్, డా.టి. మురళి మోహన్, మరియు సి ఎస్ ఈ డిపార్ట్మెంట్ ఫ్యాకల్ట్ మరియు విద్యార్థిని విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆశక్తి గల విద్యార్థులు కళాశాల అధికారిక వెబ్ సైటు ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సి ఎస్ ఈ విభాగదీపతి డా.వి. శ్రీనివాసులు తెలియచేసారు.ద

## ఇళ్ల స్థలాల కేటాయింపుకు ఎమ్మెల్యే మల్ రెడ్డి
## రంగారెడ్డి ని కలిసిన గెజిటెడ్ అధికారుల సంఘం



**రంగారెడ్డి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 20 ( వార్త సంధ్య ) :** రంగారెడ్డి జిల్లా తెలంగాణా గెజిటెడ్ అధికారుల సంఘం ప్రతినిధులు శుక్రవారం ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి ని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలుసుకుని ఇళ్ల స్థలాల కేటాయింపుకు సంబంధించి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు డాక్టర్ రామారావు, కార్యదర్శి శ్రీనేష్ కుమార్ నోరి మరియు సంఘం సభ్యులు కలిసి ఎమ్మెల్యేకు రంగారెడ్డి జిల్లా టీజీఓల డైరీ2026 మరియు క్యాలెండర్‌ను అందచేశారు. అనంతరం రంగారెడ్డి జిల్లా గెజిటెడ్ అధికారుల కోసం రంగారెడ్డి జిల్లా గెజిటెడ్ ఆఫీసర్ల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సొసైటీకి భూమిని కేటాయించాలని ఎమ్మెల్యేను అభ్యర్థించారు. అలాగే ఉద్యోగులకు చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న పలు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో శాంతిశ్రీ, సైదమ్మ, జ్యోత్స్న, రాణి, పావని, మసూద్ అలీ, ఇంద్రసేనారెడ్డి, డాక్టర్ కిరణ్ కుమార్, డాక్టర్ అజయ్ వీర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. గెజిటెడ్ అధికారుల సంక్షేమానికి సంబంధించిన అంశాలపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే, సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు సంఘం ప్రతినిధులు తెలిపారు.

## "పేద విద్యార్థులు చదువుకునే కళాశాలలో
## మెరుగైన విద్యా బోధన చేయాలి" ఎమ్మెల్యే కూనంనేని



**భద్రాద్రి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 20 (వార్తా సంధ్య) :** పేద విద్యార్థులు చదువుకునే ప్రభుత్వ కళాశాలల్లో నాణ్యమైన విద్యాబోధన కొనసాగాలని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన సరస్వతి మాత విగ్రహాన్ని శుక్రవారం ఆయన ముఖ్య అతిథిగా ఆవిష్కరించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ కళాశాల అభివృద్ధి కోసం ప్రభుత్వంతో మాట్లాడి రూ.3.86 కోట్లు మంజూరు చేయించామని తెలిపారు. గతంలో కూడా కళాశాల నూతన భవన సముదాయం నిర్మాణానికి రూ.1 కోటి, అలాగే బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ తెలంగాణ ద్వారా రూ.58 లక్షలు మంజూరు చేయించినట్లు చెప్పారు. ఇక్కడ చదువుకునే పేద విద్యార్థులకు అర్థమయ్యే విధంగా లెక్చరర్లు ముందుగానే సిద్ధమై బోధించాలన్నారు. మంచి చదువు ఉంటేనే సమాజంలో గౌరవం, గుర్తింపు లభిస్తాయని, విదేశాల్లో చదువుకునే అవకాశాలు కూడా పెరుగుతాయని తెలిపారు. అందుకే ప్రతి విద్యార్థి కష్టపడి చదవాలని ఆయన పిలుపునిచ్చారు. జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కత్తి రమేష్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కే. సాబీర్ పాషా, కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, విద్యానగర్ పంచాయతీ సర్పంచ్ శాంతి ప్రియ, టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు సంఘం వెంకట పుల్లయ్య, ఇంటర్మీడియట్ జిల్లా నోడల్ అధికారి హెచ్. వెంకటేశ్వరరావు, సరస్వతి విగ్రహ దాత సరంజన్ కుమార్ అగ్రవాల్, బీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు వి. సీతారాం, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం కార్యక్రమానికి విచ్చేసిన అతిథులు, పూర్వ విద్యార్థులు మరియు విగ్రహ ఏర్పాటుకు సహకరించిన దాతలను ఘనంగా సన్మానించారు.

# ట్రై కార్పొరేషన్ లను పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకు స్వచ్ఛ ఆటో కార్మికులు సహకరించాలి : ట్రై కార్పొరేషన్ ల కమిషనర్లు

పారిశుద్ధ్యం మెరుగుపరిచేందుకు కార్మికులతో ప్రత్యేక సమావేశం

స్వచ్ఛ ఆటో కార్మికుల సమస్యలను ఓపిగ్గా విన్న కమిషనర్ లు

కార్మికుల ఉద్యోగ భద్రతకు కమిషనర్ల హామీ

ప్రమాద బీమా సౌకర్యం వర్తించేదుకు నిర్ణయం.

రోజూ క్రమం తప్పకుండా ప్రతి ఇంటి నుంచి 100 శాతం చెత్త సేకరిస్తామని కమిషనర్ లకు కార్మికుల హామీ




**హైదరాబాద్, ఫిబ్రవరి 20 ( వార్త సంధ్య ) :** గ్రేటర్ హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి ట్రై కార్పొరేషన్లను మరింత పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకు స్వచ్ఛ ఆటో టిప్పర్ కార్మికులు పూర్తి సహకారం అందించాలని ట్రై కార్పొరేషన్ల కమిషనర్లు ఆర్.వి. కర్ణన్, జి. సృజన, టి. వినయ్ కృష్ణారెడ్డి సంయుక్తంగా కోరారు. శుక్రవారం సాయంత్రం జీహెచ్ఎంసీ హెడ్ కార్యాలయంలో స్వచ్ఛ ఆటో డ్రైవర్లు, పారిశుద్ధ్య కార్మికులతో కమిషనర్లు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వచ్ఛ ఆటో టిప్పర్ కార్మికుల సమస్యలు, విజ్ఞప్తులను వారు ఓపిగ్గా విని స్పందించారు. ఈ సందర్భంగా కమిషనర్లు మాట్లాడుతూ క్యూర్ పరిధిలోని ట్రై కార్పొరేషన్ ప్రాంతాల్లో సానిటేషన్‌ను మరింత మెరుగుపరచాలని ఇటీవలే స్పష్టం చేసినట్లు తెలిపారు. రోడ్లకు ఇరువైపులా, కాలనీలలో ఎక్కడా చెత్త కనిపించకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు చెప్పారు. స్వచ్ఛ ఆటో కార్మికుల సహకారం లేకుండా ఇది సాధ్యం కాదని పేర్కొన్నారు. త్వరలో అమలు చేయనున్న 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో పారిశుద్ధ్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. సానిటేషన్‌పై ఫోకస్ చేయాలంటే ప్రైమరీ చెత్త సేకరణపై దృష్టి పెట్టాల్సి ఉంటుందని, అందులో స్వచ్ఛ ఆటోల పాత్ర కీలకమని అన్నారు. కేటాయించిన ఏరియాలో ప్రతిరోజు క్రమం తప్పకుండా ప్రతి ఇంటి నుంచి 100 శాతం చెత్త సేకరణ చేపట్టాలని సూచించారు. స్వచ్ఛ ఆటోల ద్వారా కేటాయించిన ప్రాంతాల్లో పూర్తి స్థాయిలో చెత్త సేకరణ జరుగుతున్నదీ లేదో కార్పొరేషన్ పారిశుద్ధ్య సిబ్బంది పర్యవేక్షిస్తారని కమిషనర్లు తెలిపారు. ఆర్టీఓ అధికారుల నుంచి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని, చెత్త అన్‌లోడింగ్ సమయంలో వెయిటింగ్ పీరియడ్‌ను తగ్గించేందుకు అవసరమైన చోట ఇంటర్మీడియట్ పోర్టబుల్ ట్రాన్స్‌ఫర్ పాయింట్లను ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. కొత్తగా విలీనమైన పురపాలికల్లో మ్యాపింగ్ పూర్తి చేసి ప్రతిరోజూ ఇంటింటి చెత్త సేకరణను పర్యవేక్షిస్తామని చెప్పారు. కార్మికులకు ప్రమాదం జరిగితే ఎక్స్‌గ్రేషియా చెల్లించడంతో పాటు ఉద్యోగ భద్రతకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే ప్రమాద బీమా సౌకర్యం వర్తింపజేయడానికి నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. ఏదైనా కారణంతో స్వచ్ఛ ఆటో కార్మికులు విధులకు హాజరు కాలేని పక్షంలో తమ ఎస్ఎఫ్ఏలకు ముందుగానే సమాచారం ఇవ్వాలని సూచించారు. దీంతో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకునే వీలు ఉంటుందని తెలిపారు. సమావేశం ముగింపులో రోజూ క్రమం తప్పకుండా ప్రతి ఇంటి నుంచి 100 శాతం చెత్త సేకరిస్తామని స్వచ్ఛ ఆటో కార్మికులు కమిషనర్లకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సానిటేషన్ అదనపు కమిషనర్లు రఘు ప్రసాద్, రవి కిరణ్ యాదగిరిరావు, చీఫ్ మెడికల్ ఆఫీసర్ పద్మజ తదితరులు పాల్గొన్నారు.



# సీబీఎస్ఈ ఎన్ఓసీ ప్రాసెసింగ్ పేరుతో రూ.70 వేల లంచం ఏసీబీ రెడ్ హ్యాండెడ్‌గా పట్టివేత



**రంగారెడ్డి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 20 ( వార్త సంధ్య ) :** ఫిర్యాదుదారుడి పాఠశాలకు సంబంధించిన 20262027 విద్యా సంవత్సరపు సీబీఎస్ఈ ఎన్ఓసీ సర్టిఫికేట్ దరఖాస్తును ప్రాసెస్ చేసి ఉన్నతాధికారులకు పంపేందుకు గానూ రూ.70,000 లంచం డిమాండ్ చేసిన పాఠశాల విద్యాశాఖ కమిషనర్ మరియు డైరెక్టర్ కార్యాలయ సూపరింటెండెంట్ (జనరల్) సంగీన ఫణిరాజ్‌ను తెలంగాణ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఏసీబీ అధికారుల వివరాల ప్రకారం, ఎన్ఓసీ ఫైల్‌ను ప్రాసెస్ చేసి ముందుకు పంపించేందుకు లంచం కోరినట్లు ఫిర్యాదు అందడంతో ఉచ్చుపట్టి ఆపరేషన్ నిర్వహించారు. ఈ క్రమంలో రంగారెడ్డి జిల్లా డీఈవో కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ గుమ్మిడాల శ్రీధర్ ద్వారా రూ.70,000 నగదు స్వీకరిస్తుండగా అధికారులు దాడి చేసి పట్టుకున్నారు. పట్టుబడిన నిందితుల వద్ద నుంచి లంచం మొత్తాన్ని స్వాధీనం చేసుకున్న అధికారులు, తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని, లంచం డిమాండ్ చేసే అధికారులపై కఠిన చర్యలు తప్పవని ఏసీబీ స్పష్టం చేసింది.

# బహుజన రాజ్య స్థాపన లక్ష్యంగా స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి

**కురిమల శంకర్ పిలుపు**




**కొత్తగూడెం కార్పొరేషన్, ఫిబ్రవరి 20 (వార్త సంధ్య):** బహుజనవాదులు, పూలేఅంబేద్కర్ సిద్ధాంతాలను విశ్వసించే నాయకులు స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని కురిమల శంకర్ బహిరంగ పిలుపునిచ్చారు. బహుజన రాజ్య స్థాపన లక్ష్యంగా జరగబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో పోటీ చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో బహుజన వాదానికి బలమైన వేదికగా స్థానిక సంస్థలు మారాలని అన్నారు. జ్యోతిరావు పూలే బి.ఆర్. అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రజాప్రతినిధులుగా ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. పోరాటం ద్వారానే సామాజిక న్యాయం సాధ్యమని, "పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప" అన్న నినాదంతో ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.బహుజన వాదులను ఏకం చేయడానికి బహుజన్ సమాజ్ పార్టీ అన్ని విధాలుగా సహకరిస్తుందని తెలిపారు. ఎన్నికల్లో పోటీ చేయదలచిన అభ్యర్థులకు బీఫార్మ్ అందజేయడానికి పార్టీ సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. అభ్యర్థుల ఎంపికలో సామాజిక నిబద్ధత, ప్రజాసేవా దృక్పథం, ఉద్యమ పట్ల అంకితభావానికి ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు.కొత్తగూడెం నియోజకవర్గంలో బహుజన శక్తులను ఒకే వేదికపైకి తీసుకురావడానికి విస్తృత స్థాయి సమావేశాలు, చర్చలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. గ్రామ గ్రామాన ప్రజలను చైతన్యపరచి బహుజన రాజ్య సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాల్లో పోటీ చేయదలచిన పూలేఅంబేద్కర్ వాదులు తనను సంప్రదించాలని ఆయన సూచించారు.

# ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్

**ఆన్‌లైన్‌లో యూరియా ఎక్కడ బుక్ చేయాలి ఎలా చేయాలో మీకు తెలుసా?**

**యూరియా సమస్య తీర్చేందుకు ఫర్టిలైజర్ యాప్ తెచ్చిన ప్రభుత్వం**

**యాప్‌లో బుక్ చేసుకుంటే 2 రోజుల్లోనే రానున్న యూరియా**

**ఆన్‌లైన్ ద్వారా సులభంగా బుక్ చేసుకునే అవకాశం**



గత ఖరీఫ్ సీజన్‌లో యూరియా కోసం తెలంగాణ రైతాంగం అష్టకష్టాలు పడింది. ప్రతి రోజూ వార్తా పత్రికల్లో యూరియాపైనా కథనాలే. యూరియా గోదాముల వద్ద గొడవలు, రైతులపై పోలీసుల కఠిన వైఖరి వంటి వాటిపై తీవ్ర విమర్శలు వచ్చాయి. రబీ సీజన్ అలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వ్యవసాయ శాఖ ముందు జాగ్రత్త వహించింది. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం రైతులకు సులువుగా ఉండేలా ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్‌ను తీసుకువచ్చింది. దీని ద్వారా రైతులు సులభంగా యూరియాను బుక్ చేసుకోవచ్చు.బుకింగ్ ప్రాసెస్‌ను ఇలా తెలుసుకోండి : ముందుగా గూగుల్ ప్లే స్టోర్‌లో Fertilizer<, Fertilizer Booking App అని ఎంటర్ చేయాలి. యాప్‌ను ఓపెన్ చేసిన తర్వాత రైతులు తమ పూర్తి వివరాలతో ముందుగా లాగిన్ కావాలి. భూమి ఉన్న రైతులు పట్టాదారు పాస్ పుస్తకం నంబర్, భూమిలేని లేదా కౌలు రైతులు తమ ఆధార్ నంబర్‌ను ఉపయోగించి నమోదు కావాలి. వివరాలు నమోదు చేసిన వెంటనే రైతు మొబైల్ ఫోన్‌కు ఓటీపీ(వన్ టైమ్ పాస్‌వర్డ్) వస్తుంది. తర్వాత సీజన్ ఏదో ఎంపిక చెయ్యాలి. అంటే ఖరీఫ్, రబీలలో ఇప్పుడు యాసంగి అంటే రబీ సీజన్ అని తెలుసుకుని ఎంచుకోవాలి. తర్వాత జిల్లా, పంట వివరాలు ఎంచుకోవాలి. ఆ ఓటీపీ ద్వారా రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేసుకోవాలి. రిజిస్ట్రేషన్ పద్ధతి సులభంగా ఉండటంతో రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొనాల్సిన అవసరం లేదు.

**ఆన్‌లైన్‌లో చెల్లింపులు లేవు :** అనంతరం సమీప డీలర్ల దగ్గర ఎంత స్టాక్ ఉందో మీకు స్క్రీన్‌పైన కనిపిస్తుంది. మీ అర్హత ఆధారంగా యూరియా బస్తాల సంఖ్య ఎంటర్ చేసి బుకింగ్ చేసుకోవచ్చు. తర్వాత బుకింగ్ ఐడీ నంబర్ వస్తుంది. బుకింగ్ తర్వాత 24 నుంచి 48 గంటల్లో డీలర్ దగ్గరకు వెళ్లి యూరియా బ్యాగులు తీసుకోండి. లేటైతే బుకింగ్ క్యాన్సిల్ అయ్యే అవకాశం కూడా ఉంది. డబ్బులు ఎలా చెల్లించాలనే సందేహం ఉండొచ్చు. ప్రస్తుతం ఆన్‌లైన్‌లో మాత్రం చెల్లింపు లేదు. డీలర్ దగ్గరకు వెళ్లినప్పుడు క్యాష్ లేదా యూపీఐతో చెల్లించండి. సబ్సిడీ ధరకే యూరియా పొందండి.

**భూమి ఉన్న సదరు జిల్లాలోనే బుకింగ్ :** ఈ ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్ ద్వారా యూరియా బుక్ చేసుకోవాలనుకునే రైతులు తప్పనిసరిగా తమ సాగు భూమి ఉన్న జిల్లా నుంచే బుకింగ్ చేయాలి. ఒకసారి యూరియాను పొందిన రైతుకు మరోసారి బుకింగ్ చేసుకునే అవకాశం మళ్లీ 15 రోజుల తర్వాతే లభిస్తుంది. బుక్ చేసుకున్న అనంతరం 48 గంటల్లోపు యూరియా బస్తాలను తీసుకోవాలి. నిర్ణీత సమయంలో తీసుకోకపోతే ఆ రైతు పేరు యూరియా లబ్ధిదారుల జాబితా నుంచి తొలగిస్తారు. అప్పుడు మళ్లీ కొత్తగా బుకింగ్ చేసుకోవాల్సిన అవసరం ఏర్పడుతుంది.

**సాయం చేయడానికి ఏఈఓలు :** కొంతమంది రైతులు అనివార్య కారణాల వల్ల తమ ఫోన్ నంబర్ మారిన సందర్భా ల్లో ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉంటుంది. అలాంటి వారు తమ కొత్త మొబైల్ నంబర్‌తో సమీప ఏఈఓలు వద్దకు వెళ్లి వివరాలను మార్చుకుంటే సరిపోతుంది. గ్రామాల్లో ఏఈఓలు ఇప్పటికే ఇంటింటికి వెళ్లి రైతులకు బుకింగ్ యాప్ వాడకంపై అవగాహన కల్పిస్తున్నారు. దీంతో రైతులు టెక్నాలజీని సులభంగా వినియోగించే అవకాశం ఉంది. అయితే ఇక్కడ ఒక సమస్య ఉత్పన్నమవుతోంది. స్మార్ట్ ఫోన్లు లేని వారికి పెద్ద చిక్కు వచ్చి పడుతుంది. ఈ యూరియా విషయంలో మాత్రం రైతులకు చాలా ఇబ్బందులు వచ్చాయి.

# వద్దన్నా డబ్బులిస్తారు తరువాత ఉన్నదంతా ఊడ్చేస్తారు

**రుణ యాప్ నిర్వాహకుల మాయాజాలంలో పడి అమాయకులు బలి**

**సులభంగా రుణం తీసుకోవచ్చని నమ్మించి మోసం**

**బెదిరింపు కాల్స్ వస్తే భయపడొద్దంటున్న పోలీసులు**




రుణ యాప్ నిర్వాహకుల మాయాజాలంలో పడి అమాయక ప్రజలు నిట్టనిలువునా మోసపోతున్నారు. యాప్‌ల ద్వారా సులభంగా రుణం తీసుకోవచ్చని నమ్మిస్తున్న నిర్వాహకులు మెల్లిగా ముగ్గులోకి లాగుతున్నారు. ఖాతాలో డబ్బులు వేసి ఆ తర్వాత అసలు రంగు బయటపెడుతున్నారు. ఫొటోలు మార్ఫింగ్ చేసి బ్లాక్ మెయిల్‌కు దిగుతున్నారు. ఈ మోసాల పట్ల ఎవరికీ చెప్పుకోలేక పోతున్న రుణగ్రహీతలు లోలోన కుమిలిపోయి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు.

**తక్షణం డబ్బు అందుతుందని :** ఆర్థిక అవసరాలు తక్షణ రుణ ఆశ వెరసి చాలామంది రుణయాప్‌ల ఉచ్చులో చిక్కుకుంటున్నారు. ఎటువంటి పత్రాలు అవసరం లేకుండానే సులభంగా రుణం పొందవచ్చు. ఫోన్ చేసిన క్షణాల్లోనే డబ్బు మీ ఖాతాలో జమ అవుతుందంటూ యాప్ నిర్వాహకులు నమ్మిస్తున్నారు. వారి మాటలు నమ్మి రుణాల కోసం ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకుంటే ఇక అంతే సంగతులు. ఉన్నదంతా సమర్పించుకోవాల్సిందే.

**లింక్ క్లిక్ చేస్తే అంతే సంగతులు :** రుణం ఖాతాలో జమ చేసే ముందు సదరు వ్యక్తులు ఫోన్‌కు కొన్ని లింకులు పంపుతారు. ఆ లింక్ క్లిక్ చేస్తే ఫోన్‌లో ఉన్న డాటాతో సహా ఫోటోలు సమస్తం కేటుగాళ్ల చేతిలోకి వెళ్లిపోతుంది. తీసుకున్న రుణం మొత్తం చెల్లించినా ఇంకా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ కోరినంత నగదు ఇవ్వాలంటారు. లేదంటే ఫోటోలను మార్ఫింగ్ చేసి అసభ్య చిత్రాలను ఆన్‌లైన్‌లో పోస్టు చేస్తామని బెదిరింపులకు గురి చేస్తారు.

**నకిలీ లోన్ ఆప్‌లతో మోసాలు :** నకిలీ లోన్‌యాప్‌ల వేధింపులు తాళలేక ఇటీవల హైదరాబాద్‌కు చెందిన ఓ వ్యక్తి 36 లక్షలకు పైగా పోగొట్టుకున్నాడు. సనత్ నగర్‌కు చెందిన 46 ఏళ్ల బాధితుడు రెండు లోన్ యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకున్నాడు. ప్రారంభంలో చిన్న మొత్తంలో రుణం తీసుకున్న బాధితుడు వాటిని సకాలంలోనే తిరిగి చెల్లించాడు. అయితే, బాధితుడి అనుమతి లేకుండానే నిర్వాహకులు భారీ మొత్తంలో నగదును అతని ఖాతాలో జమ చేస్తూ వచ్చారు. కేవలం 7 రోజుల గడువు అని చెప్పి నిర్వాహకులు వేధింపులు మొదలుపెట్టారు.

**వీటికి అనుమతి ఇవ్వకండి :** యాప్‌ను ఇన్‌స్టాల్ చేసే సమయంలో ఫోన్‌లోని కాంటాక్ట్స్, గ్యాలరీ అనుమతులు తీసుకున్న నిర్వాహకులు బాధితుడి ఫోటోలను సేకరించారు. ఆ ఫోటోలను అశ్లీల చిత్రాలుగా మార్చి బాధితుడి బంధువులు, స్నేహితులకు పంపిస్తామంటూ బెదిరింపులకు దిగారు. ఈ మానసిక వేధింపులకు భయపడిన బాధితుడు సెప్టెంబర్ 2025 నుంచి ఫిబ్రవరి 2026 మధ్య కాలంలో వారు సుమారు 64లక్షల 16వేల 242 చెల్లించాడు. నిందితులు బాధితుడికి పంపిన 29 లక్షలను మినహాయిస్తే నికరంగా 36 లక్షలకు పైగా నష్టపోయాడు."ప్రస్తుతం ఉన్న లోన్ ఆప్స్ అన్ని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అనుమతి లేకుండా ఉన్నవే. రాష్ట్ర వ్యాప్తంగా ఇలాంటి నాన్ అథంటికేటెడ్ ఆప్స్ కొన్ని వేల సంఖ్యలో ఉన్నాయి. ఇటువంటి ఆప్స్‌లో లోన్లు తీసుకుంటే ప్రజలు ప్రమాదంలో పడినట్లే. అందుకే ఇలాంటి ఆప్‌ల మోసాల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలి. ఒక వెల ఇలాంటి మోసానికి గురైనా వెంటనే 1930కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలి." – రెడ్డన్న, విశ్రాంత అదనపు ఎస్పీ

**ఈ జాగ్రత్తలు తప్పనిసరి :** లోన్ యాప్స్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సైబర్ క్రైం పోలీసులు, నిపుణులు సూచిస్తున్నారు. లోన్ యాప్‌లకు కాంటాక్ట్స్, గ్యాలరీ, కెమెరా, మెసేజ్‌ల యాక్సెస్ ఇవ్వవద్దని సూచిస్తున్నారు. వేధిస్తూ బెదిరింపు కాల్స్ వస్తే భయపడి డబ్బులు పంపవద్దని వెంటనే పోలీసులను ఆశ్రయించాలని తెలిపారు. లేదంటే https://cybercrime.gov.in/ వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని అన్నారు. ధృవీకరించిన యాప్‌లనే వాడాలని ఆర్‌బీఐ గుర్తింపు పొందిన బ్యాంకులు, ఆర్థిక సంస్థల యాప్‌ల ద్వారానే రుణాలు తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. ఆర్‌బీఐ వెబ్‌సైట్‌లో రిజిస్టర్డ్ లెండర్స్ జాబితాను తనిఖీ చేయాలంటున్నారు. సైబర్ భద్రతపై ఎప్పటికప్పుడు అప్‌డేట్స్ కోసం సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ హైదరాబాద్ వారి సోషల్ మీడియా ఖాతాలను అనుసరించాలని నిపుణులు సూచిస్తున్నారు.

# కోచింగ్ సెంటర్ ఉన్న బిల్డింగ్‌లో భారీ అగ్నిప్రమాదం

**సకాలంలో గుర్తించడంతో తప్పిన పెనుముప్పు**

**హైదరాబాద్ మైత్రీవనం చౌరస్తాలోని ఓ బిల్డింగ్‌లో భారీ అగ్నిప్రమాదం**

**తక్షణం గుర్తించడంతో తప్పిన పెను ప్రమాదం**

**గ్రౌండ్ ఫ్లోర్‌లో షార్ట్ సర్క్యూట్‌తో ఏర్పడిన మంటలు**

**సకాలంలో నియంత్రిండంతో తప్పన ముప్పు**




హైదరాబాద్ అమీర్‌పేట మైత్రీవనం చౌరస్తాలోని ఓ బిల్డింగ్‌లో భారీ అగ్నిప్రమాదాన్ని సకాలంలో గుర్తించడంతో పెను ముప్పు తప్పింది. గ్రౌండ్ ఫ్లోర్‌లో జరిగిన విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఏర్పడిన మంటలను అక్కడితోనే నియంత్రించగలగడంతో పొగలు మాత్రమే వ్యాపించాయి. ఎవ్వరికీ ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అధికారులు, స్థానికులు అంతా ఊపిరిపీల్చుకున్నారు.

**షార్ట్ సర్క్యూట్ కారణంగా :** హైదరాబాద్ మహానగరంలో అత్యధిక జనసాంద్రత ఉండే మైత్రీవనం చౌరస్తాలో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. అయితే దీనిని సకాలంలో గుర్తించడంతో భారీ ముప్పు తప్పింది. ఆదిత్య ఎన్‌క్లేవ్ బిల్డింగ్ అన్నపూర్ణ బ్లాక్ గ్రౌండ్ ఫ్లోర్‌లోని ప్యానెల్ బోర్డులో ఉదయం షార్ట్ సర్క్యూట్ అయ్యింది. పక్కనే ఉన్న షాప్ యజమానులు మంటలను నియంత్రించేందుకు ప్రయత్నించారు. సకాలంలో అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలికి చేరుకుంది. దీంతో మంటలు వ్యాపించకుండా అక్కడికే నియంత్రించగలిగారు.

**భయాందోళనకు గురైన విద్యార్థులు :** దట్టమైన పొగ మొదటి, రెండో అంతస్తులకు వ్యాపించడంతో కోచింగ్ సెంటర్‌లోని విద్యార్థులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. హుటాహుటీన వారందరినీ స్థానికులు, అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు సురక్షితంగా కిందకు దింపారు. సుమారు 60 మంది వరకు కిందకు దింపామని అధికారులు వెల్లడించారు.

**కిటికీల నుంచి దూకి :** ఉదయం 11 గంటల సమయంలో తమకు సమాచారం అందిందని అగ్నిమాపక అధికారి తెలిపారు. తక్షణమే 3 అగ్నిమాపక కేంద్రాల నుంచి సిబ్బందితో చేరుకున్నామని వెల్లడించారు. ఆ సమయంలో గ్రౌండ్‌ఫ్లోర్‌లోనే మంటలు ఉండేవని చెప్పుకొచ్చారు. కేబుల్ డక్‌లో షార్ట్‌సర్క్యూట్ అయిందని తెలిపారు. పైకి పొగలు వచ్చాయని చెప్పారు. ఈ నేపథ్యంలో లోపల ఉన్న కొందరు భయపడి కిటికీల నుంచి బయటకు వచ్చారని ఆయన అన్నారు. అందరినీ సేఫ్‌గా బయటకు తీసుకువచ్చామని పేర్కొన్నారు. షార్ట్ సర్క్యూట్ నేపథ్యంలో అగ్నిప్రమాదం జరిగే అవకాశం ఇంకా ఉందని అన్నారు. ఈ నేపథ్యంలో ఎవరినీ లోపలికి వెళ్లకుండా చర్యలు తీసుకున్నామన్నారు. క్లియరెన్స్ వచ్చేవరకు లోపలికి ఎవరినీ అనుమతించమని చెప్పారు."ఉదయం 11 గంటల సమయంలో సమాచారం అందింది. తక్షణమే 3 అగ్నిమాపక కేంద్రాల నుంచి సిబ్బందితో చేరుకున్నాం. ఆ సమయంలో గ్రౌండ్‌ఫ్లోర్‌లోనే మంటలు ఉండేవి. కేబుల్ డక్‌లో షార్ట్‌సర్క్యూట్ అయింది. పైకి పొగలు వచ్చాయి. దీంతో లోపల ఉన్న కొందరు భయపడి కిటికీల నుంచి బయటకు వచ్చారు. అందరినీ సేఫ్‌గా బయటకు తీసుకువచ్చాం. షార్ట్ సర్క్యూట్ నేపథ్యంలో అగ్నిప్రమాదం జరిగే అవకాశం ఇంకా ఉంది. ఈ నేపథ్యంలో ఎవరినీ లోపలికి రానివ్వకుండా చర్యలు తీసుకున్నాం. క్లియరెన్స్ వచ్చేవరకు ఎవరినీ లోపలికి అనుమతించం." – అగ్నిమాపక అధికారిఅగ్నిమాపక సిబ్బంది, స్థానికులు, పోలీసులు అంతా సకాలంలో స్పందించడం వల్ల ప్రమాదం తప్పిందని అధికారులు తెలిపారు. భవనంలో మధ్యాహ్నం వరకు విద్యుత్ నిలిపేసి అనంతరం పునరుద్ధరిస్తామన్నారు.

**అధికారుల తనిఖీలో లోపాల కారణంగా :** అగ్నిప్రమాదం గురించి తెలుసుకున్న మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఘటనాస్థలానికి చేరుకుని సహాయకచర్యలను పరిశీలించారు. నగరంలో అగ్నిప్రమాదాలు ఎక్కువ అవుతున్నాయని అధికారుల తనిఖీలు లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని తలసాని ఆరోపించారు. దీనికి తగిన జాగ్రత్తలు, ప్రణాళికలు రచించడం లేదని ప్రభుత్వాన్ని విమర్శించారు.

# కేంద్ర 'గణన' ఓ ఎత్తుగడ



కులగణనకు కేంద్రప్రభుత్వం ఆమోదం తెలపడంతో ఇది రాహుల్‌గాంధీ సాధించిన విజయమని కాంగ్రెస్ నాయకులు సంబురపడుతున్నారు. కానీ, ప్రధాని ఎత్తుగడలను పరిశీలిస్తే అసలు విషయం బోధపడుతుంది. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కులగణనపైనే ప్రధానంగా ప్రచారం సాగింది. కులగణన జరపాలని కాంగ్రెస్ డిమాండ్ చేయగా.. కులం పేరుతో విడదీయడానికి ప్రయత్నిస్తున్నారని, విడిపోతే చెడిపోతామని కులగణనకు వ్యతిరేకంగా ప్రధాని మోదీ బలంగా గళం వినిపించారు. తీరా చూస్తే మహారాష్ట్రలో బీజేపీ కూటమి భారీ విజయం సాధించింది. బీజేపీ మొదటినుంచి కులగణనను వ్యతిరేకిస్తూ వచ్చింది. 'హిందువులం బంధువులం' అనే ఆర్‌ఎస్‌ఎస్ నినాదం పైకి వినిపించకపోయినా.. కాంగ్రెస్, ఇతర పక్షాలు కులగణన అంశాన్ని తెరపైకి తెచ్చిన ప్రతీసారి విడిపోతే చెడిపోతామని బీజేపీ చెబుతూ వస్తున్నది. అలాంటి బీజేపీ ప్రభుత్వం హఠాత్తుగా ఈసారి జనాభా లెక్కల్లో కులగణన కూడా చేపట్టనున్నట్టు ప్రకటించడం గమనార్హం. ఈ మేరకు ఏప్రిల్ 30న జరిగిన క్యాబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. మన దేశంలో తొలుత బీహార్‌లో కులగణన జరిగింది. తర్వాత తెలంగాణ, కర్ణాటకలో నిర్వహించారు. కర్ణాటకతోపాటు తెలంగాణలో కులగణన తప్పులతడకగా ఉందని విమర్శలు వచ్చాయి. తమ కులం జనాభాను తగ్గించారని కొన్ని సామాజికవర్గాలు ఆరోపణలు చేశాయి. అధికార పార్టీ నాయకులు సైతం కులాల లెక్కలు సరిగ్గా లేవని విమర్శించారు. ఆయా రాష్ట్రాల్లో జరిగిన కులగణన రాజకీయంగా ఉపయోగపడవచ్చేమో కానీ, అవి చట్టబద్ధం కావు. జనాభా లెక్కల సేకరణ అంశం కేంద్రం పరిధిలోనిది కావడమే అందుకు కారణం. ఆ విషయం తెలిసినా రాజకీయ కారణాలతో కొన్ని రాష్ట్రాలు కులాల లెక్కలు తీస్తూనే ఉన్నాయి. కులగణన చేపట్టాలని భారత్ జోడో యాత్ర సమయంలో రాహుల్‌గాంధీ డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో ఇది రాహుల్ విజయమని కాంగ్రెస్ నాయకుల ప్రచారం. ఇది సమాజ్‌వాదీ పార్టీ విజయమనేది అఖిలేష్ యాదవ్ అభిప్రాయం. ఇది మన విజయమని బీహార్ పాలకుల వాదన. జనతా దళ్, లోక్ జనశక్తి, ఎన్సీపీ, డీఎంకే పార్టీలు తమ విజయమని చెప్పుకోగా, బీజేపీ మిత్రపక్షాలు జేడీయూ, ఎల్‌జేపీ (రాం విలాస్ పాశ్వాన్) పార్టీలు తమ విజయమని ప్రకటిస్తున్నాయి. కులగణన డిమాండ్ చేయడమంటే దేశ ద్రోహమేనని, దేశాన్ని కులం పేరుతో విభజించే ప్రయత్నమని మొన్నటివరకు విమర్శించిన బీజేపీ సైతం ఇది మోదీ సామాజిక విప్లవమని గొప్పగా చెప్తున్నది. ఈ విజయం ఎవరిదనే విషయాన్ని పక్కనపెడితే ఇప్పటి వరకు స్వతంత్ర భారతంలో కులగణన చేయలేదనేది వాస్తవం. కులగణన వల్ల దేశంలో ఏ సామాజికవర్గం వారు ఎంత మంది ఉన్నారనే విషయం తేటతెల్లమవుతుంది. తద్వారా సామాజిక, రాజకీయరంగాల్లో ఆయా కులాలకు న్యాయం చేసేందుకు ప్రభుత్వం వద్ద లెక్కలు అందుబాటులో ఉంటాయి. అయితే, కులగణన తమ విజయమని కాంగ్రెస్ చెప్పుకొంటే దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఐదు దశాబ్దాల పాటు అధికారంలో ఉన్నా సామాజిక న్యాయం కోసం కులగణన చేయాలనే ఆలోచన రానందుకు కూడా కాంగ్రెస్ బాధ్యత వహించాలి. కులగణనను అంత తీవ్రంగా వ్యతిరేకించి, చివరకు బీజేపీ నాయకులూ ఊహించని, ఆశించని విధంగా ఎలాంటి ముందస్తు ప్రచారం లేకుండా హఠాత్తుగా మోదీ ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు.దీనివల్ల తాత్కాలికంగా రాహుల్‌గాంధీకి క్రెడిట్ రావచ్చు. కానీ, కాంగ్రెస్ ముక్త్ భారత్ కోరుకునే మోదీ ఆ పార్టీకి ఉపయోగపడే నిర్ణయం తీసుకుంటారా? ఇక్కడే అసలు మతలబు ఉంది. ప్రస్తుతం కాంగ్రెస్ చేతిలో ఉన్న ఏకైక ఆయుధం కులగణన. మైనారిటీ మంత్రం కూడా కాంగ్రెస్‌ను గట్టెక్కించలేకపోతున్నది. కాంగ్రెస్ ప్రస్తుతం మూడు రాష్ట్రాల్లోనే అధికారంలో ఉంది. తెలంగాణ, కర్ణాటక ప్రభుత్వాలు రెండేండ్లలోపే తీవ్ర వ్యతిరేకతను మూటగట్టుకున్నాయి. తెలంగాణలో పాలన, హామీ ల అమలు చూసి తమను గెలిపించాలని మహారాష్ట్రలో కాంగ్రెస్ విస్తృతంగా ప్రచారం చేసింది. కానీ, బీజేపీకి ఊహించని మెజారిటీ వచ్చిం ది. ఇలాంటి పరిస్థితుల్లో కాంగ్రెస్‌కు ప్రయోజనం కలిగించే నిర్ణయం మోదీ ఎందుకు తీసుకుంటారు? కాంగ్రెస్ చేతిలో ఉన్న చివరి ఆయుధాన్ని సైతం లాగేసుకోవడానికే మోదీ ఈ నిర్ణయాన్ని తీసుకున్నారు. సాధారణంగా 2025లో జనాభా లెక్కల సేకరణ ప్రారంభం కావాలి. లెక్కల సేకరణ పూర్తయిన తర్వాత అధికారికంగా ప్రకటించడానికి రెండేండ్ల సమయం తీసుకుంటారు. ఇప్పటికే ఈ ఏడాది ప్రథమార్ధం చివరికి వచ్చేశాం. ఇంకా జనాభా లెక్కల సేకరణ మొదలుకాలేదు. అంటే 2029లో జరిగే పార్లమెంట్ ఎన్నికల నాటికి జనాభా లెక్కల సేకరణ పూర్తి చేసి, అధికారికంగా ప్రకటించే అవకాశాలు తక్కువే. కులగణన చేయాలని కేంద్రం నిర్ణయం తీసుకున్నందున ఇకపై కులగణన కోసం కాంగ్రెస్ డిమాండ్ చేయలేదు. ముందుగానే రాహుల్‌ను మోదీ కట్టడి చేసేశారు. ఉమ్మడి రాష్ట్రంలో ఉచిత విద్యుత్తు అంశానికి, కులగణన నిర్ణయానికి ఓ సారూప్యత ఉన్నది. 2004 ఎన్నికలకు ముందు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వ్యవసాయానికి ఉచిత విద్యుత్తు ఇవ్వాలని డిమాండ్ చేయగా, ఉచిత విద్యుత్తు ఇస్తే కరెంట్ తీగలు బట్టలు ఆరేసుకోవడానికి పనికొస్తాయని అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు విమర్శించారు. ఆ ఎన్నికల్లో ఓడిపోయాక టీడీపీ తొలి సమావేశంలోనే తాము మళ్లీ అధికారంలోకి వస్తే ఉచిత విద్యుత్తు ఇస్తామని చంద్రబాబు ప్రకటించారు. సంస్కరణలవాది అని బాబును ఆకాశానికెత్తిన మీడియా సైతం ఏంటీ ఈ యూటర్న్ అని విమర్శించింది. ఈ హామీ అసలు ఉద్దేశం ఏమిటనేది పార్టీ నేతలకు చంద్రబాబు వివరించారు. 'మనం ఉచిత విద్యుత్తు సాధ్యం కాదని వాదించినంతకాలం అది కాంగ్రెస్‌కు మైలేజీగా మారుతుంది. వచ్చే ఎన్నికల్లో సైతం ఇదే ప్రధాన అంశమైతే మనకు ఇబ్బంది. యూటర్న్ అని మీడియా చెప్పినా ఫర్వాలేదు. మేం కూడా ఉచిత విద్యుత్తు ఇస్తామని ప్రకటిస్తే ఆ అంశం ఎన్నికల్లో ప్రధానాంశం కాకుండాపోతుంది. మనకు కావలసింది అదే' అని చంద్రబాబు పార్టీ నేతలతో చెప్పారు. ఇప్పుడు మోదీ సరిగ్గా అదే చేశారు.

# పొరుగుకు నీటికోట తాళాలు



తలాపున పారుతున్న గోదారిగంగను కొండలెక్కించుకున్నం. సాగునీటికి, తాగునీటికి ఢోకా లేకుండా వరుస ఎత్తిపోతలతో నీటికి నడకలు నేర్పినం. నీరు పారింది. తెలంగాణ సాగు బాగుపడింది. నెర్రెలుబారిన నేల దేశానికే అన్నపూర్ణగా ఎదిగింది. ఇదంతా కేసీఆర్ సాధించిన విజయ గాథ. కానీ, ఇప్పుడు మన నీటికోట తాళాలను తెలంగాణ విరోధుల చేతికిస్తున్నారు. గోదారిని చెరబట్టేందుకు పొరుగు సీఎం చంద్రబాబు, దూరాలకు తరలించుకుపోయేందుకు ప్రధాని మోదీ ఎత్తులు వేస్తున్నారు. గోదారిని కొల్లగొట్టి, తెలంగాణను ఎండబెట్టే దారుణానికి ఒడిగడుతున్నారు. చంద్రబాబు పోలవరం రిజర్వాయర్‌ను విస్తరించి బొల్లపల్లి రిజర్వాయర్‌కు అటునుంచి బనకచర్లకు నీటిని మళ్లించేందుకు పావులు కదుపుతున్నారు. 200 టీఎంసీలకుపైగా నీటిని ఎగరేసుకుపోయే పన్నాగమిది. జాతీయ ప్రాజెక్టుగా చెప్పుకొనే పోలవరంలో కేం ద్రం అనుమతి లేకుండానే మార్పులుచేర్పులు చేయాలంటే సాధ్యమా? అంటే ఢిల్లీ మిలాఖతు కూడా ఇందులో ఉందని స్పష్టంగా అర్థమవుతున్నది. దరఖాస్తులు లేవు, అనుమతులూ లేవు. కానీ, పోలవరం-బనకచర్ల లింకుకు కేంద్రం రూ.3 వేల కోట్లు ఇస్తానని చెప్పడమే అందుకు తార్కాణం. చంద్రబాబు అధికారంలోకి రాగానే బనకచర్లను ఎత్తుకోవడం, అదేవిధంగా తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్ ఏర్పడిన కొత్తలోనే ఇదే అదనుగా గోదావరి-కావేరి అనుసంధానం ప్రతిపాదనను కేంద్రం బయటకు తేవడం కాకతాళీయం ఏమీ కాదు. పోలవరాన్ని పరుగులు పెట్టించడానికి ఏకంగా ప్రధాని రంగంలోకి దిగడం గమనార్హం. గోదారి జలాలు తెలంగాణకు దక్కకుండా ఎగరేసుకుపోయి ఎక్కడెక్కడో జలసంతర్పణ చేస్తామనటం విడ్డూరం. ఏపీ, కేంద్రం ఈ విషయంలో తోడుదొంగల్లా వ్యవహరిస్తున్నాయనేది నూటికి నూరుపాళ్ల వాస్తవం. ఇలా రెండువైపుల నుంచి జరుగుతున్న దాడి వల్ల తెలంగాణ ప్రయోజనాలు గోదారిలో మునిగిపోయే ప్రమాదం స్పష్టంగా కనిపిస్తున్నది. ఈ జలదోపిడీకి సీఎం రేవంత్ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రెండింతలుగా వంతపాడుతున్నది. ఒకటి, తెలంగాణ గోదారి జలాల హక్కులను కాపాడటంలో నిర్లిప్తంగా ఉండిపోవడం. రెండు, తెలంగాణ గోదారి జలాలు గరిష్ఠంగా వినియోగించుకునేందుకు మహత్తరమైన వ్యవస్థను కలిగిన కాళేశ్వరాన్ని కేవలం మేడిగడ్డలోని ఒక్క పిల్లర్ కుంగిపోయిందనే సాకుతో కాటగలపడం. మన ప్రాజెక్టులను మనమే నిర్వీర్యం చేసుకొని పొరుగువారి, ఇంకా అవతల ఉన్నవారి ప్రాజెక్టులు నింపేందుకు నీటిని వదిలేయడం మన కన్నును మనమే పొడుచుకోవడం తప్ప మరొకటి కాదు. పొరుగు రాష్ట్రం, కేంద్రం అడుగడుగునా కాళ్లల్లో కట్టెలు పెట్టినా తెలంగాణ నీటిహక్కును కాపాడేందుకు కేసీఆర్ తెగించి కొట్లాడారు. కాళేశ్వరం వంటి అద్భుతమైన, అద్వితీయమైన ప్రాజెక్టును కట్టారు. కానీ, ఇప్పుడు అదంతా గోదారిలో కలిపి పొరుగు జలదోపిడీకి గేట్లు ఎత్తేందుకు సిద్ధమయ్యారు కాంగ్రెస్ పాలకులు. పైనుంచి మహారాష్ట్ర ప్రాజెక్టుల వల్ల గోదారి నీళ్లు మనకు ఎటూరావు. దిగువన వస్తాయన్న చోట కట్టిన ప్రాజెక్టును చేజేతులా చంపి పొరుగువారికి తోడుపడాలని తహతహలాడుతున్నారు. మరి తెలంగాణ ప్రజానీకం, ముఖ్యంగా రైతాంగం ఏం కావాలి? అనేది ప్రశ్న.

# కాఫీ తాగడానికే కాదండోయ్ ఇలా తలస్నానం చేస్తే తెల్లజుట్టు నల్లగా మారి పొడుగ్గా పెరుగుతుందట..

జుట్టు బలంగా ఆరోగ్యంగా ఎదిగేందుకు తోడ్పడుతుంది. ఇందుకోసం కాఫీ పౌడర్‌లో కావాల్సినంత కొబ్బరి నూనె కలిపి తలకు పట్టించి 20 నిమిషాల పాటు అలాగే వదిలేయాలి. 20 నిమిషాల తర్వాత తలస్నానం చేసేయాలి. ఇలా కనీసం వారానికి రెండు సార్లు చేయాలి. కాఫీ పౌడర్ తో వారం లో 2 సార్లు ఇలా మాస్క్ వేసుకుంటే జుట్టు నల్లగా మారే అవకాశముంది. కాఫీ మంచి సౌందర్య సాధనంగా పనిచేస్తుంది. అందాన్ని కాపాడడంలో కాఫీ కీ రోల్ పోషిస్తుంది. కాఫీని వాడడం వల్ల చర్మానికి, జుట్టుకి ఎంతో మేలు చేస్తుంది. కాఫీ మిశ్రమంతో జుట్టు బలంగా, మెరుస్తూ ఉండేలా చేసుకోవచ్చు.. అదేలాగంటే కాఫీ పౌడర్ తో చేసిన హెయిర్ మాస్క్ కురులకు మంచి ఆరోగ్యాన్ని కలిగిస్తుంది. జుట్టు బలంగా ఆరోగ్యంగా ఎదిగేందుకు తోడ్పడుతుంది. ఇందుకోసం కాఫీ పౌడర్‌లో కావాల్సినంత కొబ్బరి నూనె కలిపి తలకు పట్టించి 20 నిమిషాల పాటు అలాగే వదిలేయాలి. 20 నిమిషాల తర్వాత తలస్నానం చేసేయాలి. ఇలా కనీసం వారానికి రెండు సార్లు చేయాలి. కాఫీ పౌడర్ తో వారం లో 2 సార్లు ఇలా మాస్క్ వేసుకుంటే జుట్టు నల్లగా మారే అవకాశముంది. జుట్టు సంరక్షణలో కాఫీని వాడేందుకు మరో పద్ధతి కూడా ఉంది. ఇందుకోసం ఒక గిన్నెలో కప్పు పెరుగు, చెంచా కాఫీపొడి, అరచెక్క నిమ్మరసం వేసి బాగా కలుపుకోవాలి.. ఈ మిశ్రమాన్ని జుట్టు కుదుళ్ల నుంచి చివర్ల వరకు పూర్తిగా పట్టించాలి. తలంతట పూర్తిగా అప్లై చేసిన అరగంట తర్వాత గోరువెచ్చని నీటితో తలస్నానం చేస్తే చాలు. ఈ ప్యాక్‌తో జుట్టుకు మంచి కండిషనర్‌లా పనిచేసి కేశాలకు మృదువు, మెరుపును తెస్తుంది. మరోక పద్ధతిలో ఒక స్పూన్ కాఫీ పొడి, మయోనైజ్, గ్లిజరిన్ తీసుకుని బాగా మిక్స్ చేసుకోవాలి. ఈ





మిశ్రమాన్ని జుట్టు కుదుళ్ల నుంచి శిరోజాల చివర్ల వరకు స్మూత్‌గా అప్లై చేసుకోవాలి. సుమారు అరగంట నుంచి 45 నిమిషాల పాటు ఆరనిచ్చి తక్కువ గాఢత కలిగిన షాంపుతో స్నానం చేస్తే చాలు. కుదుళ్లను ఆరోగ్యంగా ఉంచి, శిరోజాలు చిట్లకుండా సంరక్షిస్తుంది.

**రూ.51 కోట్ల విలువైన బంగారు టాయిలెట్ చోరీ.. దొంగకు ప్రత్యేక శిక్ష!**

కాఫీ తో మరో పద్ధతిలో కూడా హెయిర్ ప్యాక్ తయారు చేసుకోవచ్చు. ఇందుకోసం ఒక స్పూన్ కాఫీ పొడికి రెండు విటమిన్ ఈ క్యాప్సుల్స్ కలిపి తలంతటా రాసి అరగంట ఆరనివ్వాలి. ఆ తరువాత గోరు వెచ్చని నీటితో వాష్ చేసుకోవాలి. క్రమం తప్పకుండా తరచూ ఇలా చేస్తూ ఉంటే.. కొద్దిరోజుల్లోనే నల్లటి ఒత్తైన జుట్టు మీ సొంతమవుతుంది.

# ఒంట్లో కొలెస్ట్రాల్ మాయం చేసే బ్లాక్ చాక్లెట్.. మ్యాజిక్ తెలిస్తే





బ్లాక్ చాక్లెట్ తింటే గుండె పనితీరు కూడా మెరుగుపడుతుందని కొంతమంది ఆరోగ్య నిపుణులు తెలుపుతున్నారు. కొంతమందిలో బ్లాక్ చాక్లెట్ తినడం వల్ల నొప్పులు కూడా తొలగిపోతాయి. దీనివల్ల శరీరానికి ఎంతో హాయి లభిస్తుంది. కొలెస్ట్రాల్ తగ్గించుకోవాలనుకునే వారు తప్పకుండా బ్లాక్ చాక్లెట్ ను క్రమం తప్పకుండా తీసుకోవాల్సి ఉంటుంది చాక్లెట్స్ అంటే దాదాపు అందరికీ ఇష్టమే.. అయితే, చాక్లెట్స్‌లో డార్క్ చాక్లెట్ తినడం వల్ల కలిగే ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని ఆరోగ్య నిపుణులు చెబుతుంటారు. అందుకే చాలా మంది తరచూ డార్క్ చాక్లెట్స్ తింటుంటారు. డార్క్ చాక్లెట్లలో ఉండే కోక్ శరీరానికి చాలా ప్రయోజనాలు కలిగిస్తుంది. ముఖ్యంగా రక్తపోటును తగ్గించడంలో డార్క్ చాక్లెట్లు బాగా ఉపయోగపడతాయి. బ్లాక్ చాక్లెట్లో దీ, జు, ఖ% విటమిన్స్ పుష్కలంగా లభిస్తాయి. ఇవి అనేక రకాల దీర్ఘకాలిక వ్యాధుల నుంచి విముక్తి కలిగిస్తాయి. డార్క్ చాక్లెట్లు ఎండార్ఫిన్ విడుదలను ప్రోత్సహిస్తాయి. ఎండార్ఫిన్ ఒత్తడి వల్ల దుష్ప్రభావాలను తగ్గించి, ప్రశాంతతను, మానసిక స్థితిని మెరుగుపరుస్తుంది. డార్క్ చాక్లెట్లలో ఫ్లేవనాయిడ్స్ ఉంటాయి. రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. డార్క్ చాక్లెట్లలో ఉండే ఫ్లేవనాయిడ్స్ మన శరీరానికి చాలా ముఖ్యం. ఇవి రక్త ప్రసరణను మెరుగుపరుస్తాయి. హృదయ సంబంధ సమస్యలను తగ్గిస్తాయి. డార్క్ చాక్లెట్లు ఇన్సులెన్స్ రెసిస్టెన్స్‌ను తగ్గించి, మధుమేహాన్ని అదుపులో ఉంచుతాయి. అయితే, బ్లాక్ చాక్లెట్స్ తినటం వల్ల కూడా అంతే ఆరోగ్యం అంటున్నారు నిపుణులు. ముఖ్యంగా బ్లాక్ చాక్లెట్ లో ప్రత్యేకమైన కెఫీన్ ఉంటుంది. ఇది ఎంతగానో శరీరానికి సహాయపడుతుంది. ప్రతిరోజు బ్లాక్ చాక్లెట్ తినడం వల్ల కొలెస్ట్రాల్ పరిమాణాలు కూడా సులభంగా తగ్గిపోతాయి. బ్లాక్ చాక్లెట్‌లో లభించే పొటాషియం గుండెకు కూడా ఎంతో మేలు చేస్తుంది. అంతేకాకుండా దీర్ఘకాలిక వ్యాధులను రాకుండా రక్షిస్తుంది. ముఖ్యంగా శరీరంలోని కొలెస్ట్రాల్ పరిమాణాలు పెరగడం వల్ల ఎదురయ్యే సమస్యల నుంచి కూడా బ్లాక్ చాక్లెట్ రక్షిస్తుంది. బ్లాక్ చాక్లెట్ తింటే గుండె పనితీరు కూడా మెరుగుపడుతుందని కొంతమంది ఆరోగ్య నిపుణులు తెలుపుతున్నారు. కొంతమందిలో బ్లాక్ చాక్లెట్ తినడం వల్ల నొప్పులు కూడా తొలగిపోతాయి. దీనివల్ల శరీరానికి ఎంతో హాయి లభిస్తుంది. కొలెస్ట్రాల్ తగ్గించుకోవాలనుకునే వారు తప్పకుండా బ్లాక్ చాక్లెట్ ను క్రమం తప్పకుండా తీసుకోవాల్సి ఉంటుంది.

# పచ్చి క్యారెట్ వర్సెస్ ఉడికించిన క్యారెట్.. ఏది బెస్ట్? ఇది తెలిస్తే మీ అభిప్రాయం మార్చుకుంటారు

ప్రపంచవ్యాప్తంగా దాదాపు ప్రతి ఇంట్లోనూ క్యారెట్‌లు నిత్యం వాడుకలో ఉండే ఒక కూరగాయ. రుచికి రుచి, ఆరోగ్యానికి ఆరోగ్యం అందించే క్యారెట్‌లను పచ్చిగా తింటే ఎక్కువ లాభమా, లేదా వండినవి తింటే ఎక్కువ ప్రయోజనమా అనే చర్చ తాజాగా మొదలైంది. జిమ్ ట్రైనర్ రాల్బన్ డిసౌజా చేసిన ఒక వైరల్ వీడియో ఈ సంభాషణకు తెర లేపింది. క్యారెట్‌లోని కీలక పోషకాలను శరీరం ఎలా గ్రహిస్తుంది? పచ్చివి, వండినవి రెండింటిలో ఏది ఉత్తమం? వంటి అంశాలపై ఇప్పుడు లోతుగా పరిశీలిద్దాం. ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఇంట్లోనూ క్యారెట్‌లు ఒక ప్రధాన ఆహార పదార్థం. అవి రుచిని, పోషకాలను అందిస్తాయి. పచ్చిగా తిన్నా, వండినా అవి పోషకమైనవే. అయితే, క్యారెట్‌ల ఆరోగ్య ప్రయోజనాలను పూర్తిగా పొందడానికి వాటిని ఎలా తినాలి? పచ్చి క్యారెట్‌లు ఆరోగ్యకరమా, వండినవి ఆరోగ్యకరమా అనే అంశంపై జిమ్ ట్రైనర్ రాల్బన్ డిసౌజా విడుదల చేసిన కొత్త వీడియో ఒక ఆసక్తికరమైన చర్చను లేవనెత్తింది.

**పచ్చిదా.. వండినదా.. ఏది తినాలి?**

క్యారెట్‌లలో బీటా-కెరోటిన్ ఉంటుంది, ఇది శరీరంలో విటమిన్ ఎ గా మారుతుంది. విటమిన్ ఎ కళ్ళకు, రోగనిరోధక వ్యవస్థకు, చర్మానికి ముఖ్యమైన పోషకం. అయితే, డిసౌజా గుర్తుచేసినట్లుగా, మీరు పచ్చి క్యారెట్‌లను తిన్నప్పుడు, మీ శరీరం కేవలం 3 నుండి 4 శాతం బీటా-కెరోటిన్‌ను మాత్రమే గ్రహిస్తుంది. అయితే, క్యారెట్‌లను వండటం వల్ల బీటా-కెరోటిన్ శోషణ దాదాపు 40 శాతం వరకు పెరుగుతుంది. అంటే, క్యారెట్‌లను ఆవిరి పట్టడం, ఉడికించడం లేదా పాన్-ఫ్రై చేయడం ద్వారా వాటిని మరింత ఆరోగ్యకరంగా మార్చవచ్చు. విటమిన్ ఎ కొవ్వులో కరిగేది కాబట్టి, అది శరీరానికి సులభంగా అందడానికి వండిన క్యారెట్‌లకు కొద్దిగా నెయ్యి లేదా నూనెను జోడించమని కూడా ఆయన సిఫార్సు చేస్తున్నారు.

**క్యారెట్ వివాదంపై నెటిజన్ల స్పందన**

ఈ చర్చ ఇప్పుడు సోషల్ మీడియాకు విస్తరించింది, చాలా మంది తమ అభిప్రాయాలను పచ్చి క్యారెట్‌లు లేదా వండిన క్యారెట్‌లను తినే ఉత్తమ పద్ధతిపై పోస్ట్ చేస్తున్నారు. కొందరు వినియోగదారులు పచ్చి క్యారెట్‌లను క్రంచీగా, రుచికరమైన స్నాక్‌గా ఇష్టపడుతున్నామని పేర్కొన్నారు. మరికొందరు క్లాసిక్ వంటకాలైన సబ్జీలు, ఖిచిడి వంటి వాటిలో వండిన క్యారెట్‌లను ప్రధానంగా ఉపయోగిస్తారని ఎత్తి చూపారు. ఒక వినియోగదారుడు అయితే, ఇది 'గాజర్ కా హల్వా'ను ఆస్వాదించడానికి మరో సాకు అని సరదాగా వ్యాఖ్యానించారు.

**పచ్చి క్యారెట్‌లు లేదా వండినవి ఏవి తినాలి?**

పచ్చివి, వండిన క్యారెట్‌లకు వాటికవే ప్రయోజనాలు ఉన్నాయి.



పచ్చి క్యారెట్‌లలో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది, ఇది కడుపు నిండిన అనుభూతిని ఎక్కువసేపు కలిగిస్తుంది జీర్ణక్రియ ఆరోగ్యానికి తోడ్పడుతుంది. దీనికి విరుద్ధంగా, క్యారెట్‌లను వండటం వల్ల పోషకాల శోషణ పెరగవచ్చు మరియు ఆహార విషయాన్ని తగ్గించవచ్చు. పోషకాహార నిపుణులు క్యారెట్‌లను ఆవిరి పట్టాలని లేదా సగం ఉడికించాలని, వాటి పోషక విలువలు అలాగే ఉండేలా అతిగా ఉడికించకూడదని సిఫార్సు చేస్తున్నారు. చివరికి, క్యారెట్‌లను తినడానికి ఉత్తమ పద్ధతి వ్యక్తిగత అభిరుచి పోషకాహార అవసరాలపై ఆధారపడి ఉంటుంది. మీరు వాటిని పచ్చిగా ఇష్టపడినా లేదా వండినవి ఇష్టపడినా, మీ ఆహారంలో క్యారెట్‌లను చేర్చడం మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి ఒక అద్భుతమైన పద్ధతి.

# పాస్తా వేడిగా కాదు.. ఫ్రిజ్‌లో ఉంచి 6-7 గంటల తర్వాత తిన్నారంటే..! నమ్మలేని లాభాలు





పాస్తా అనేది కార్బోహైడ్రేట్లు అధికంగా ఉండే ఆహారం. దీనిని పిండి, వెన్న, జున్నుతో తయారు చేస్తారు. బరువు తగ్గే వారికి, మధుమేహ వ్యాధిగ్రస్తులకు దీనిని తీసుకోకపోవడమే మంచిది. నిజానికి పాస్తా ఆరోగ్యానికి మంచిదా? కాదా? ఇది ఆరోగ్యానికి ఎలా ఉపయోగపడుతుంది? పాస్తాను వేడిగా కాకుండా చల్లగా తినడం వల్ల కలిగే ప్రయోజనాలు ఏమిటి? మనకు తెలియదుగానీ.. కొన్ని ఆహారాలు శరీరంపై ప్రతికూల ప్రభావాలను చూపుతాయి. కానీ రోజువారీ జీవనంలో అన్నింటినీ కలిపేసి భోజనంలో వినియోగిస్తుంటాం. అందుకే ప్రతిరోజూ అల్పాహారం నుండి రాత్రి భోజనం వరకు ప్రతిదీ జాగ్రత్త తీసుకోవాలి. బెంగళూరు లాంటి నగరాల్లో అల్పాహారంగా పాస్తా తినడం సాధారణం. ఎందుకంటే ఉదయం జాబ్‌కి వెళ్లడం, పిల్లలను త్వరగా పాఠశాలకు పంపడం వంటి పనుల నుంచి టైమ్ సేవ్ చేయడానికి తక్షణ స్నాక్‌గా కూడా ఇది పని చేస్తుంది. పాస్తా అనేది కార్బోహైడ్రేట్లు అధికంగా ఉండే ఆహారం. దీనిని పిండి, వెన్న, జున్నుతో తయారు చేస్తారు. బరువు తగ్గే వారికి, మధుమేహ వ్యాధిగ్రస్తులకు దీనిని తీసుకోకపోవడమే మంచిది. నిజానికి పాస్తా ఆరోగ్యానికి మంచిదా? కాదా? ఇది ఆరోగ్యానికి ఎలా ఉపయోగపడుతుంది? పాస్తాను వేడిగా కాకుండా చల్లగా తినడం వల్ల కలిగే ప్రయోజనాలు ఏమిటి? వంటి వివరాలు నిపుణుల మాటల్లో మీకోసం.. పాస్తాలోని గ్లైసెమిక్ కంటెంట్ డయాబెటిస్, బరువు పెరిగే ప్రమాదాన్ని పెంచుతుంది. కానీ మీరు దీనిని ఉడికించి, చల్లబడిన తర్వాత రిఫ్రిజిరేటర్‌లో ఉంచి ఆ తర్వాత తీసుకుంటే మాత్రం ఆరోగ్యంపై దీని ప్రభావం అంతగా ఉండదు. పాస్తాను ఉడికించి కనీసం 7-8 గంటలు చల్లబరచడం వల్ల అది చాలా ఆరోగ్యకరమైనదిగా మారుతుది. మొత్తం ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. మంచిది. పాస్తాను కనీసం 7-8 గంటలు చల్లబరచడం ద్వారా, దానిలోని రెసిస్టెంట్ స్టార్చ్ జీర్ణం కావడం సులభం అవుతుంది. వంటకం మొత్తం కేలరీల సంఖ్యను 30-50% తగ్గిస్తుంది. ఇది ఫైబర్ కంటెంట్‌ను కూడా పెంచుతుంది. ఇది డయాబెటిస్‌తో బాధపడేవారికి, బరువు తగ్గడానికి మంచిదని నిపుణులు అంటున్నారు. ఇది చిన్న ప్రేగులలో పిండి పదార్థం చక్కెరగా విచ్ఛిన్నం కాకుండా నిరోధిస్తుంది. దీంతో ఇది నేరుగా పెద్ద ప్రేగులోకి కదులుతుంది. ఇది పేగులోని మంచి బ్యాక్టీరియాను షార్ట్-చైన్ ఫ్యాటీ యాసిడ్స్ (%ూజఖీూ%) ఉత్పత్తి చేయడానికి మరింత ప్రేరేపిస్తుంది. ఇది మొత్తం ప్రేగు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఇది వాపును తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. ఉడికించిన పాస్తాను చల్లబరిచి తీసుకోవడం వల్ల తక్కువ గ్లైసెమిక్ సూచికను కలిగి ఉంటుంది. దీని వలన ఇందులో ఉండే కార్బోహైడ్రేట్లు సులభంగా జీర్ణమవుతాయి. భోజనం తర్వాత రక్తంలో గ్లూకోజ్ స్థాయిలపై ప్రభావాన్ని తగ్గిస్తుంది. ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరిచి, బయోటిక్‌గా పనిచేస్తుంది. అంతేకాకుండా ఇది ఊబకాయం, జీవక్రియ సిండ్రోమ్, గట్ ఆరోగ్యాన్ని నివారించడంలోనూ సహాయపడుతుంది. రోగనిరోధక శక్తిని పెంచుతుంది.

# పాక్స్ సిలికాలో చేరిన ఇండియా

**ఏఐ, సెమీకండక్టర్ తయారీ రంగంలో కీలక ముందడుగు!**

**అమెరికాతో ఏఐ, ఖనిజాల కోసం భారత్ కీలక ఒప్పందం**

**దీనితో పాక్స్ సిలికా కూటమిలోని సభ్య దేశాల నుంచి గొప్ప సహకారం పొందే ఛాన్స్!**




ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), సెమీకండక్టర్ తయారీ రంగంలో అద్భుత పురోగతి సాధించే దిశగా భారత్ కీలక ముందడుగు వేసింది. ఈ రంగాల్లో అగ్రగామి దేశాలు సభ్యులుగా ఉన్న 'పాక్స్ సిలికా' కూటమిలో ఇండియా చేరింది. ఏఐ, కీలక ఖనిజాల కోసం అమెరికాతో చారిత్రక ఒప్పందం ఖరారు చేసుకుంది. తద్వారా ఏఐ, కీలక ఖనిజాలు, సరఫరా చెయిన్, భద్రత, ఆర్థిక రంగాల్లో కూటమిలోని సభ్యదేశాల నుంచి భారత్ గొప్ప సహకారం పొందే అవకాశం దక్కించుకుంది. దిల్లీలో జరుగుతున్న 'ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ వేదికగా ఈ ఒప్పందంపై భారత్ సంతకం చేసింది. ఈ కార్యక్రమానికి కేంద్ర ఐటీ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్, భారత్‌లోని యూఎస్ రాయబారి సెర్గియో గోర్, అమెరికా ఆర్థిక వ్యవహారాల సహాయ మంత్రి జాకబ్ హెల్బర్గ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన అమెరికా రాయబారి సెర్గియో గోర్, పాక్స్ సిలికా అనేది సామర్థ్యాల కలయికగా అభివర్ణించారు. స్వేచ్ఛాయుత ప్రజలు ఏకమైతే భవిష్యత్తు వారిదే అవుతుందని చెప్పడానికి పాక్స్ సిలికా ఒక నిదర్శనమని అమెరికా మంత్రి జాకబ్ హెల్బర్గ్ వ్యాఖ్యానించారు. రెండు దేశాల మధ్య వాణిజ్య ఒప్పందాన్ని ఖరారు చేయడం సహా ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసే దిశగా అడుగులు పడుతున్న వేళ ఈ పరిణామం ప్రాధాన్యం సంతరించుకుంది.'వాణిజ్య ఒప్పందం నుంచి ప్యాక్స్ సిలికా వరకు, అలాగే రక్షణ సహకారం వరకు మన రెండు దేశాలు కలిసి పనిచేయడానికి అపారమైన అవకాశాలు ఉన్నాయి. ప్యాక్స్ సిలికాలో భారత్ చేరడం ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాల గమనాన్ని మరింత వేగవంతం చేసే వ్యూహాత్మక ముందడుగు. భారత్ అపారమైన ప్రతిభ కలిగిన దేశం. సవాళ్లను ఎదుర్కొనే సామర్థ్యం భారత్‌కు ఉంది. ఈ కూటమికి భారత్ ఇంజనీరింగ్ నైపుణ్యం ఎంతో కీలకం. ప్రతిభతో పాటు, క్లిష్టమైన ఖనిజాల ప్రాసెసింగ్ సామర్థ్యంలోనూ భారత్ గణనీయమైన పురోగతి సాధించింది. దీనిపై మేము పూర్తిస్థాయిలో కలిసి పనిచేస్తున్నాం. ప్యాక్స్ సిలికా ఫ్రేమ్‌వర్క్ కింద నమ్మకమైన ఏఐ సాంకేతికతలను అమెరికా, భారత్‌తో పంచుకుంటుంది."“మా మిత్రదేశాలు ఆర్థిక ఒత్తిళ్లు, బెదిరింపులను ఎదుర్కోవడం మేము గమనిస్తున్నాం. వారు తమ సార్వభౌమాధికారం లేదా శ్రేయస్సులో ఏదో ఒకటి ఎంచుకోవాల్సిన పరిస్థితి వస్తోంది. ప్రపంచ సరఫరా గొలుసు కేవలం కొన్ని ప్రాంతాల్లోనే కేంద్రీకృతమై ఉండటంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. అందుకే నేడు ప్యాక్స్ సిలికా డిక్లరేషన్‌పై సంతకం చేస్తూ, బ్లాక్ మెయిలింగ్‌కు 'నో' చెబుతున్నాం. ఆర్థిక భద్రతే జాతీయ భద్రత అని మేము చాటిచెబుతున్నాం."

**భారత్‌పై విశ్వాసం**

ప్రధాని మోదీ కృషితో యావత్ ప్రపంచం భారత్‌పై పూర్తి విశ్వాసం కనబరుస్తోందని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ చెప్పారు. ఈ క్రమంలో కుదిరిన ఈ ఒప్పందం వల్ల భారత్‌లో సెమీకండక్టర్ తయారీకి అనువైన వాతావరణం అభివృద్ధి చెందుతుందని తెలిపారు.

**పాక్స్ సిలికా**

కీలక ఖనిజాలు, ఏఐ కోసం సురక్షితమైన, వినూత్నమైన, నమ్మకమైన ప్రపంచ స్థాయి సరఫరా వ్యవస్థను నిర్మించాలనే లక్ష్యంతో 2025 డిసెంబర్‌లో 'పాక్స్ సిలికా' కూటమిని ప్రారంభించారు. గతేడాది డిసెంబర్ 12న వాషింగ్టన్‌లో జరిగిన పాక్స్ సిలికా సమ్మిట్‌లో భాగస్వామ్య దేశాలు ఈ డిక్లరేషన్‌పై సంతకాలు చేశాయి. ఇందులో ఆస్ట్రేలియా, గ్రీస్, ఇజ్రాయెల్, జపాన్, ఖతార్, దక్షిణ కొరియా, సింగపూర్, యూఏఈ, యూకే సభ్య దేశాలుగా ఉన్నాయి. ముడి సరుకుల నుంచి సెమీకండక్టర్లు, ఏఐ మౌలిక సదుపాయాల వరకు అన్ని దశల్లో ఆర్థిక, సాంకేతిక సహకారాన్ని పెంపొందించుకోవడం ద్వారా స్థిరమైన ఆర్థిక వ్యవస్థను నెలకొల్పడం ఈ కూటమి ప్రధాన లక్ష్యం. దీర్ఘకాలిక శ్రేయస్సుకు కృత్రిమ మేధస్సు ఒక పరివర్తనాత్మక శక్తి అని గుర్తిస్తున్నట్లు సభ్య దేశాలు ప్రకటించాయి. భద్రత, అభివృద్ధిని కాపాడుకోవడానికి నమ్మకమైన ఏఐ వ్యవస్థలు ఎంతో కీలకమని పేర్కొన్నాయి.

**భారత్‌కు ప్రయోజనం ఏమిటి?**

'పాక్స్ సిలికా' కూటమి వల్ల భారతదేశ సెమీకండక్టర్, ఏఐ రంగానికి అనేక ప్రయోజనాలు చేకూరనున్నాయి. సెమీకండక్టర్ తయారీకి సిలికాన్, గాలియం, జెర్మేనియం వంటి కీలక ఖనిజాల నిరంతర సరఫరా అవసరం కాగా, సహజ వనరులు, సాంకేతిక పరిజ్ఞానం పుష్కలంగా ఉన్న దేశాలతో కూడిన ఈ కూటమిలో చేరడం వల్ల భారతదేశానికి స్థిరమైన, నమ్మకమైన సరఫరా వ్యవస్థ అందుబాటులోకి వస్తుంది. తద్వారా ప్రపంచ భౌగోళిక రాజకీయాల వల్ల వచ్చే కుదుపులు లేదా చైనా వంటి ఒకే దేశంపై ఆధారపడటం వల్ల ఎదురయ్యే ముప్పుల నుంచి మన తయారీ రంగానికి రక్షణ లభిస్తుంది. అమెరికా నేతృత్వంలోని ఈ కూటమిలో చేరడం ద్వారా భారత్ ప్రపంచ టెక్ సప్లై చైన్‌లో నమ్మకమైన, స్థిరమైన, సురక్షితమైన కేంద్రంగా మారుతుంది. ఇది సెమీకండక్టర్ తయారీ రంగంలో ఫ్యాబ్స్, అసెంబ్లింగ్, టెస్టింగ్, మార్కింగ్, ప్యాకేజింగ్ కేంద్రాల స్థాపనకు భారత్ అత్యంత ఆకర్షణీయమైన గమ్యస్థానంగా మారుతుంది. సెమీకండక్టర్ల తయారీకి అత్యున్నత సాంకేతికత, భారీ పెట్టుబడులు అవసరం కాగా పాక్స్ సిలికాలో అమెరికా, జపాన్, దక్షిణ కొరియా వంటి సెమీకండక్టర్ రంగంలో అగ్రగామి దేశాలు ఉన్నాయి. ఈ కూటమిలో భాగం కావడం వల్ల విజ్ఞాన బదిలీ సహా చిప్ డిజైన్, తయారీకి అధునాతన పద్ధతులు తెలుసుకోవచ్చు. భవిష్యత్ తరానికి అవసరమైన ఏఐ చిప్స్, మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేయడానికి ఉమ్మడి పరిశోధనలు చేయవచ్చు. ఏఐ డేటా సెంటర్లకు అత్యంత శక్తివంతమైన మైక్రోచిప్‌ల అవసరం. 'సిలికాన్' లభ్యతను సురక్షితం చేసుకోవడం ద్వారా భారత్ తన దేశీయ ఏఐ స్టార్టప్‌లు, టెక్ కంపెనీలు, ప్రభుత్వ డిజిటలైజేషన్ ప్రాజెక్టులకు నిరంతరంగా కంప్యూటింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అందేలా చూసుకోవచ్చు. చిప్-డిజైన్ హబ్‌గానే కాకుండా పూర్తిగా ఇంటిగ్రేటెడ్ తయారీ, ప్యాకేజింగ్ కేంద్రంగా ఎదగడం ద్వారా భారత్‌లో వేలాది అధిక వేతనాలు, నైపుణ్యం కలిగిన ఉద్యోగాలు లభిస్తాయి. ఇది "మేక్ ఇన్ ఇండియా", "ఇండియా సెమీకండక్టర్ మిషన్" వంటి జాతీయ ప్రాజెక్టుల లక్ష్యాలకు మరింత ఊతమిస్తుంది.

# వీకెండ్ వేళ మార్కెట్లకు లాభాల కళ.. 82,800 దాటిన సెన్సెక్స్

**316 పాయింట్ల లాభంతో 82,814 వద్ద స్థిరపడిన సెన్సెక్స్**

**పీఎస్‌యూ బ్యాంకింగ్, మెటల్ రంగాల షేర్లకు లాభాలు**

**ఐటీ రంగ షేర్లలో అమ్మకాల ఒత్తిడి**

**డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ స్వల్పంగా బలపడిన వైనం**





దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం భారీ లాభాలతో ముగిశాయి. పీఎస్‌యూ బ్యాంకులు, మెటల్ రంగ షేర్లలో బలమైన కొనుగోళ్లు జరగడంతో సూచీలు రాణించాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి, సెన్సెక్స్ 316 పాయింట్లు లాభపడి 82,814 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 116 పాయింట్లు పెరిగి 25,571 వద్ద ముగిసింది.రంగాల వారీగా చూస్తే, ఐటీ, మీడియా మినహా మిగిలినవన్నీ లాభాల్లో ముగిశాయి. నిఫ్టీ ఐటీ సూచీ 0.98 శాతం నష్టపోగా, పీఎస్‌యూ బ్యాంకింగ్ సూచీ 1.68 శాతం, మెటల్ సూచీ 1.25 శాతం చొప్పున లాభపడ్డాయి. పవర్, క్యాపిటల్ గూడ్స్, ఎఫ్ఎంసీజీ స్టాక్స్‌లో కూడా కొనుగోళ్ల ఆసక్తి కనిపించింది. అయితే, మార్కెట్ బ్రెడ్త్ మాత్రం ప్రతికూలంగా ఉంది. 2,043 షేర్లు లాభపడగా, 2,511 షేర్లు నష్టాల్లో ముగిశాయి.రోజు ప్రారంభంలో ఒడుదొడుకులకు లోనైనప్పటికీ, తక్కువ స్థాయిల వద్ద నాణ్యమైన షేర్లను కొనుగోలు చేసేందుకు ఇన్వెస్టర్లు ఆసక్తి చూపడంతో మార్కెట్లు పుంజుకున్నాయని విశ్లేషకులు తెలిపారు. అమెరికా-ఇరాన్ మధ్య భౌగోళిక ఉద్రిక్తతలు, మిశ్రమ అంతర్జాతీయ సంకేతాల కారణంగా సమీప భవిష్యత్తులో మార్కెట్ కొంత రేంజ్-బౌండ్‌లోనే ఉండవచ్చని వారు అంచనా వేస్తున్నారు.ఇక డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 0.02 శాతం బలపడి 90.99 వద్ద ముగిసింది. బ్యాంక్ నిఫ్టీ కీలకమైన 61,200 స్థాయి పైన ముగియడం సానుకూల సంకేతమని, 61,000 స్థాయి కీలక మద్దతుగా, 61,350-61,400 స్థాయి తక్షణ నిరోధకంగా పనిచేయవచ్చని మార్కెట్ నిపుణులు అభిప్రాయపడ్డారు.

# 'ఏఐ'ని క్రమం తప్పకుండా వాడకుంటే ప్రమోషన్లు ఉండవు: యాక్సెంచర్ కీలక నిర్ణయం

**ఏఐ టూల్స్‌ను తప్పనిసరిగా ఉపయోగించుకోవాలని ఉద్యోగులకు యాక్సెంచర్ సూచన**

**వాటి వినియోగం ఆధారంగా కూడా లీడర్‌షిప్ రోల్స్ అందుకుంటారని స్పష్టీకరణ**

**సీనియర్ మేనేజర్లు, అసోసియేట్ డైరెక్టర్లకు కంపెనీ మెయిల్**




ప్రముఖ గ్లోబల్ కన్సల్టింగ్ దిగ్గజం యాక్సెంచర్, ప్రమోషన్ల అర్హతలో కృత్రిమ మేధ (ఏఐ)ను క్రమం తప్పకుండా ఉపయోగించడం ఒక కీలకమైన అంశంగా మార్చింది. సీనియర్ ఉద్యోగులు 'ఏఐ' టూల్స్‌ను తప్పనిసరిగా ఉపయోగించుకోవాలని యాక్సెంచర్ సూచించింది. వాటి వినియోగం ఆధారంగా కూడా లీడర్‌షిప్ రోల్స్ అందుకుంటారని, లేదంటే ప్రమోషన్లు ఉండవని సంకేతాలు ఇచ్చింది.కంపెనీలు డిజిటల్ మార్పును వేగవంతంగా అందిపుచ్చుకుంటున్నాయి. ముఖ్యంగా సాఫ్ట్‌వేర్ రంగం 'ఏఐ'ని అందిపుచ్చుకుని మెరుగైన పనితీరును కనబరచాలని ఆయా సంస్థలు భావిస్తున్నాయి. ఈ క్రమంలో యాక్సెంచర్ ఉద్యోగుల ప్రమోషన్లకు సంబంధించి ఈ కీలక సూచన చేసింది. సీనియర్ మేనేజర్లు, అసోసియేట్ డైరెక్టర్లకు కంపెనీ మెయిల్ ద్వారా ఈ సందేశం పంపించినట్లు మీడియాలో కథనాలు వచ్చాయి.లీడర్‌షిప్ పాత్రలో ఎదగడానికి ఏఐ సాధనాలను క్రమం తప్పకుండా ఉపయోగించాలని స్పష్టం చేసింది. క్లయింట్లకు అత్యుత్తమ, వేగవంతమైన సేవలు అందించడానికి ఇది అవసరమని యాక్సెంచర్ భావిస్తోంది. యాక్సెంచర్ కొంతకాలంగా ఏఐపై ప్రత్యేక దృష్టి సారిస్తోంది. ఏఐతో రీస్కిల్ చేయడం సాధ్యంకాని ఉద్యోగులకు ఉద్వాసన పలికింది.మరోవైపు, కంపెనీ ఏఐ ప్రణాళికలకు సిద్ధంగా లేని ఉద్యోగులు స్వచ్ఛందంగా ఉద్యోగ విరమణ చేయాలని గూగుల్ ఇటీవల తెలిపింది. ఇందుకోసం విరమణ ప్యాకేజీని కూడా ప్రకటించింది. అమెజాన్, మెటా, మైక్రోసాఫ్ట్ తదితర టెక్ దిగ్గజాలు కూడా గూగుల్ బాటలోనే పయనించాయి.

# ఏఐలో ఏడేళ్లలో రూ.10లక్షల కోట్ల పెట్టుబడులు పెడతాం

**ముకేశ్ అంబానీ**

**ఏఐ రంగంలో రిలియన్స్ ఇండ్రస్ట్రీస్ భారీగా పెట్టుబడులు**

**మొబైల్ డేటా మాదిరిగానే కృత్రిమ మేధలోనూ సరికొత్త విప్లవాన్ని తీసుకొస్తామని ముకేశ్ అంబానీ ప్రకటన**

ప్రముఖ రిలియన్స్ ఇండ్రస్ట్రీస్ గ్రూప్ పెట్టుబడులకు సంబంధించి మరో భారీ ప్రకటన చేసింది. ఏఐ విస్తరణ కోసం రిలియన్స్, జియో కలిసి రాబోయే ఏడు సంవత్సరాల్లో దాదాపు 10 లక్షల కోట్లు పెట్టుబడి పెట్టనున్నట్లు ప్రకటించింది. మొబైల్ డేటా మాదిరిగానే కృత్రిమ మేధలోనూ సరికొత్త విప్లవాన్ని తీసుకొస్తామని తెలిపింది. దిల్లీలో జరుగుతున్న ఏఐ ఇంపాక్ట్ సదస్సులో పాల్గొన్న రిలియన్స్ ఇండస్ట్రీస్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ముకేశ్ అంబానీ ఈ మేరకు ప్రకటన చేశారు.ఏఐలో ఇంకా బెస్ట్ రావాల్సి ఉందని సుసంపన్న యుగానికి ఆర్టిఫిషియల్ ఇంటెలీజెన్స్ నాంది పలుకుతుందని అంబానీ స్పష్టం చేశారు. 'ఇది శక్తిని కొందరి చేతుల్లోనే కేంద్రీకృతం చేస్తుందా? లేదా ప్రజలందరికీ అవకాశం కల్పిస్తుందా అనే చర్చ నడుస్తోంది' అని ముకేశ్ పేర్కొన్నారు. ఏఐలో విప్లవం తీసుకొచ్చేందుకు పని చేస్తామని తెలిపారు. ఇది ఊహాజనిత పెట్టుబడి కాదని, దేశ నిర్మాణానికి ఈ వ్యయం ఉపయోగపడనుందని ముకేశ్ వెల్లడించారు.భారత్‌ను ఇంటర్నెట్ యుగం నుంచి ఇంటెలిజెన్స్ యుగానికి మార్చుతామని అంబానీ ప్రకటించారు. ఇప్పటికే జియో, భారత్‌ను ఇంటర్నెట్ యుగానికి చేరవేసిందని, రాబోయే రోజుల్లో ఇంటెలిజెన్స్ యుగానికి అనుసంధానిస్తుందని పేర్కొన్నారు. అదేవిధంగా, భారత్‌లో ప్రతి పౌరుడికి ఆర్థిక వ్యవస్థలోని ప్రతిరంగానికి, సామాజిక అభివృద్ధిలో ప్రతి కోణానికి ప్రతి సేవకు ఏఐ సాంకేతికతను విస్తరిస్తామని చెప్పారు. రాబోయే రోజుల్లో జియో ఇంటలీజెన్స్, భారతదేశ సావరిన్ కంప్యూటర్ మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేస్తుందన్నారు.గిగివాట్ల సామర్థ్యంతో ఏఐ రెడీ డేటా సెంటర్ల నిర్మాణం ఇప్పటికే ప్రారంభమైందని అంబానీ తెలిపారు.

గుజరాత్‌లోని జామ్‌నగర్‌లో బహుళ గిగావాట్ డేటా సెంటర్ల పనులు కొనసాగుతున్నాయని ముకేశ్ చెప్పారు. 2026 చివరి ఆరు నెలల్లో 120 మెగావాట్ల సామర్థ్యం అమల్లోకి వస్తుందన్నారు. మరోవైపు, కచ్, ఆంధ్రప్రదేశ్ ప్రాంతాల్లో సౌరశక్తి ఆధారంగా 10 గిగావాట్ల వరకు గ్రీన్ పవర్ సిద్ధంగా ఉందని

ద




చెప్పారు. స్వంతంగా విద్యుత్ వనరులు ఉండటం వల్ల ఏఐ మౌలిక వసతుల ఖర్చులు తగ్గుతాయని ముకేశ్ అభిప్రాయపడ్డారు.

దీంతో పాటు 'దేశవ్యాప్త ఎడ్జ్ కంప్యూటింగ్ నెట్‌వర్క్' గురించి కూడా ఆయన ప్రస్తావించారు. జియో నెట్‌వర్క్‌తో తక్కువ సమయంలో, అతి తక్కువ ఖర్చుతో ఏఐ సేవలు అందిస్తామని అంబానీ పేర్కొన్నారు. ప్రజలు నివసించే, చదివే, పనిచేసే ప్రదేశాలకు దగ్గరగా ఇంటెలిజెన్స్‌ను తీసుకువెళ్తామన్నారు.

**'ఇంటెలిజెన్స్‌ను అద్దెకు తీసుకోలేం'**

మరోవైపు, భారత్ ఇంటెలిజెన్స్‌ను అద్దెకు తీసుకునే పరిస్థితిలో ఉండకూడదని ముకేశ్ అభిప్రాయపడ్డారు. అందుకోసం, డేటా ఖర్చును తగ్గించినట్లే ఏఐ సేవల ఖర్చును గణనీయంగా తగ్గిస్తామని పేర్కొన్నారు. అదేవిధంగా, ఏఐ సేవలు పెద్ద కంపెనీలకే పరిమితం కాకుండా, అగ్రికల్చర్, చిన్న వ్యాపారాలు, అనధికార రంగాలకు కూడా సాంకేతికతను అందించడమే లక్ష్యమని ముకేశ్ స్పష్టం చేశారు.మరోవైపు, గడిచిన కాలంలో భారత్‌లో డిజిటల్ పురోగతి గురించి ముకేశ్ ప్రస్తావించారు. గత దశాబ్దంలో భారత్ ప్రపంచంలోనే అతిపెద్ద మొబైల్ డేటా వినియోగదారుగా ఎదిగిందని అంబానీ పేర్కొన్నారు. భారత్‌లో దాదాపు 100 కోట్ల మంది ఇంటర్నెట్ వినియోగదారులు ఉన్నారని పేర్కొన్నారు. ఈ వినియోగంతో ఆధార్, యూపీఐ వంటి డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వ్యవస్థలు ప్రపంచానికి నమూనాగా పనిచేస్తాయని పేర్కొన్నారు. అదేవిధంగా 21వ శతాబ్దంలో, భారత్ ప్రపంచంలోనే గొప్ప ఏఐ శక్తుల్లో ఒకటిగా అవతరిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. అందుకు జనాభా, ప్రజాస్వామ్యం, విస్తృత డేటా ఉత్పత్తిలో దేశ బలాలను ఉదహరించారు. ఈ సందర్భంగా 'జియో ఏఐ భారత్' అనే బహుభాషా ఏఐ సామర్థ్యాన్ని పరిచయం చేశారు. మాతృభాషలోనే రైతులు, విద్యార్థులు, కళాకారులు సాంకేతికతతో మాట్లాడే అవకాశం కల్పిస్తామని చెప్పుకొచ్చారు.

# ఏఐతో ఉద్యోగ గండం.. 18 నెలల్లో లక్షల కొలువుల మాయం!


**వైట్ కాలర్ ఉద్యోగులపై తీవ్ర ప్రభావం తప్పదన్న ఆండ్రూ యాంగ్**

**ఖర్చు తగ్గించుకోవడానికి కంపెనీలు ఏఐ వైపు మొగ్గు**

**టెక్ దిగ్గజాల్లో ఇప్పటికే మొదలైన ఉద్యోగాల కోత**

**ఏఐ కంపెనీలపై పన్ను విధించాలని సూచన**

కృత్రిమ మేధ సాంకేతికత శరవేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో అమెరికాలో రాబోయే 12 నుంచి 18 నెలల్లో లక్షలాది వైట్ కాలర్ ఉద్యోగాలు ప్రమాదంలో పడనున్నాయని మాజీ డెమోక్రాటిక్ అధ్యక్ష అభ్యర్థి, వ్యాపారవేత్త ఆండ్రూ యాంగ్ సంచలన హెచ్చరికలు జారీ చేశారు. ఏఐ ప్రోగ్రామ్‌లు నిమిషాల్లో పూర్తి చేస్తున్న పనులకు గతంలో డిజైనర్లకు రోజుల సమయం పట్టేదని, ఈ మార్పు ఉద్యోగ విపత్తుకు సంకేతమని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.ఆండ్రూ యాంగ్ విశ్లేషణ ప్రకారం కాల్ సెంటర్ సిబ్బంది, మార్కెటింగ్ నిపుణులు, కోడర్లు, డేటా అనలిస్టులు చేసే పనులను ఏఐ ఇప్పుడు సులభంగా పూర్తి చేస్తోంది. కేవలం సమాచారాన్ని విశ్లేషించి నివేదికలు ఇచ్చే సీనియర్ స్థాయి ఉద్యోగుల అవసరం కూడా భవిష్యత్తులో తగ్గిపోతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఒక సంస్థ ఖర్చులను తగ్గించుకోవడానికి ఏఐని వాడి సిబ్బందిని తొలగిస్తే, పోటీలో నిలబడటానికి మిగతా సంస్థలు కూడా అదే మార్గాన్ని అనుసరించక తప్పదని ఆయన విశ్లేషించారు. సిబ్బందిని తగ్గించి లాభాలు పెంచుకునే కంపెనీలకే స్టాక్ మార్కెట్ పెద్దపీట వేయడం కూడా ఈ ధోరణికి కారణమవుతోందని తెలిపారు.ఈ పరిణామాల వల్ల అమెరికాలోని దాదాపు 7 కోట్ల వైట్ కాలర్ ఉద్యోగాల్లో 20 శాతం నుంచి 50 శాతం వరకు రాబోయే కొన్నేళ్లలో కనుమరుగయ్యే




ప్రమాదం ఉందని యాంగ్ హెచ్చరించారు. ఉద్యోగాల కోత ప్రజల కొనుగోలు శక్తిని దెబ్బతీసి, రియల్ ఎస్టేట్ రంగంపై ప్రతికూల ప్రభావం చూపుతుందని, ఇది స్థానిక ఆర్థిక వ్యవస్థలను కుంగదీస్తుందని అన్నారు. దీనికి పరిష్కారంగా 'యూనివర్సల్ బేసిక్ ఇన్కమ్' (ఖదీ×) పథకాన్ని అమలు చేయాలని, ఏఐ కంపెనీలపై అదనపు పన్నులు విధించి ఆ నిధులతో ఉపాధి కోల్పోయిన వారికి శిక్షణ ఇవ్వాలని సూచించారు.ఈ హెచ్చరికలకు బలం చేకూరుస్తూ ఇప్పటికే అమెజాన్, గూగుల్, మైక్రోసాఫ్ట్ వంటి దిగ్గజ సంస్థలు తమ కార్యకలాపాల్లో ఏఐ వినియోగాన్ని పెంచి వేలాది మంది ఉద్యోగులను తొలగించడం ప్రారంభించాయి. 2026 చివరి నాటికి ఏఐ ఆధారిత ఆటోమేషన్ వల్ల ప్రపంచ టెక్నాలజీ ఉపాధి రంగంలో భారీ మార్పులు రావడం ఖాయమని నిపుణులు అంచనా వేస్తున్నారు.

# 'స్నాక్' ఫుడ్ డెలివరీ యాప్‌ను మూసివేసిన స్విగ్గీ

**వ్యాపారంలో ఆశించిన స్థాయిలో లాభాలు లేకపోవడంతో నిలిపివేత**

**స్నాక్స్, బేవరేజెస్, మినీ మీల్స్, కేక్స్, కుకీస్ వంటివి దీని ద్వారా విక్రయం**

**దీర్ఘకాలంలో వృద్ధికి అవకాశం ఉన్న వ్యాపారాలపై దృష్టి పెట్టనున్నట్లు వెల్లడి**



ప్రముఖ ఫుడ్ డెలివరీ యాప్ స్విగ్గీ తన 15 నిమిషాల ఫుడ్ డెలివరీ యాప్ 'స్నాక్' సేవలను ప్రారంభించిన ఏడాదిలోనే మూసివేసింది. తీవ్ర పోటీ, పెరుగుతున్న నష్టాల కారణంగా 'స్నాక్'ను మూసివేసినట్లు తెలుస్తోంది. ఈ వ్యాపారంలో ఆశించిన స్థాయిలో లాభాలు లేకపోవడంతో కార్యకలాపాలను నిలిపివేసింది. దీర్ఘకాలంలో వృద్ధికి అవకాశం ఉన్న వ్యాపారాలపై దృష్టి సారించడంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు స్విగ్గీ కంపెనీ అంతర్గత ఈ-మెయిల్‌లో పేర్కొంది.క్విక్ కామర్స్ సంస్థలైన జెప్టో 'కేఫ్', బ్లింకిట్ 'బిస్ట్రో'ను ప్రారంభించడంతో స్విగ్గీ కూడా 'స్నాక్'ను ప్రారంభించింది. స్నాక్స్, బేవరేజెస్, మినీ మీల్స్, కేక్స్, కుకీస్ వంటివి దీని ద్వారా విక్రయిస్తారు. హోటళ్లు, రెస్టారెంట్లు, కేఫ్‌లకు సరఫరా చేసే వెండర్ల నుంచి ఈ సంస్థలు ఆహార పదార్థాలను సేకరించి డార్క్ స్టోర్ నుంచి సరఫరా చేస్తుంటారు. పరిమిత సంఖ్యలో సేల్స్, లాభదాయకంగా లేకపోవడం వంటి కారణాలతో ఈ ప్లాట్ ఫామ్ ను మూసివేయాలని నిర్ణయం తీసుకున్నది.



# సైకాలజికల్ థ్రిల్లర్‌తో భయపెట్టేందుకు సిద్ధమైన అనుపమ పరమేశ్వరన్

సౌత్ ఇండియాలో స్టార్ ఇమేజ్ సొంతం చేసుకున్న అనుపమ పరమేశ్వరన్, ఇప్పుడు ఒక ఇంటెన్స్ సైకాలజికల్ థ్రిల్లర్ మూవీకి సైన్ చేశారు. ఎస్ కే గీ ఎంటర్టైన్మెంట్ , బెంచ్‌మార్క్ స్టోరీటెల్లర్స్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. ఆర్జే షాన్ దర్శకత్వం వహించనుండగా.. శివిన్ నారంగ్, ప్రేరణ అరోరా, కిరణ్ బల్లపల్లి నిర్మాతలుగా వ్యవహరించనున్నారు. గతంలో అనుపమ, దర్శకుడు ఆర్జే షాన్ కాంబినేషన్‌లో వచ్చిన షార్ట్ ఫిల్మ్ డిజిటల్ ప్లాట్‌ఫామ్‌పై సూపర్ హిట్ అయ్యింది. ఇప్పుడు అదే కాంబో బిగ్ స్క్రీన్‌పై రచ్చ చేసేందుకు సిద్ధమైంది. అనుపమ పుట్టినరోజు సందర్భంగా ఈ ప్రాజెక్ట్‌ను అధికారికంగా ప్రకటించిన మేకర్స్, సినిమా షూటింగ్‌ను మే నెలలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. త్వరలోనే ఈ మూవీ టైటిల్‌ను కూడా అనౌన్స్ చేయనున్నారు. 'కార్తికేయ 2', 'రాక్షసుడు' వంటి చిత్రాలతో థ్రిల్లర్ జానర్‌లో తనకంటూ ఒక ముద్ర వేసుకున్న అనుపమ, ఈ సినిమాతో మరోసారి ప్రేక్షకులను భయపెట్టిస్తూనే అలరించబోతోంది. నిర్మాత ప్రేరణ అరోరా గతంలో రుస్తుం, టాయిలెట్: ఏక్ ప్రేమ్ కథ, ప్యాడ్ మ్యాన్, పరి వంటి విజయవంతమైన చిత్రాలతో జాతీయ స్థాయి గుర్తింపు పొందారు. ఇక ఇప్పుడు అనుపతో మూవీ చేయబోతుండటంతో.. అందరిలో ఆసక్తి నెలకొంది. అనుపమ విషయానికి వస్తే.. ప్రేమమ్, కార్తికేయ 2, రాక్షసుడు వంటి హిట్ సినిమాలతో తెలుగు, తమిళ, మలయాళ భాషల్లో మంచి క్రేజ్ సంపాదించుకుంది. ప్రస్తుతం వరుస సినిమాలతో ఫుల్ బిజీ బిజీగా గడుపుతోంది.




# ఆ స్టార్ హీరో అంటే చాలా ఇష్టం

టాలీవుడ్ యువ నటుడు అశోక్ గల్లా ప్రధాన పాత్రలో రూపొందిన దేవకి నందన వాసుదేవా అనే చిత్రంతో మానస వారణాసి తెలుగు సినీ పరిశ్రమలోకి ఎంట్రీ ఇచ్చింది. ఈ సినిమా పెద్ద స్థాయి విజయాన్ని సొంతం చేసుకోలేదు. దానితో ఈ బ్యూటీకి ఈ మూవీ ద్వారా పెద్దగా గుర్తింపు దక్కలేదు. ఈ సినిమా తర్వాత ఈమెకు కాస్త ఎక్కువగానే గ్యాప్ వచ్చింది. తాజాగా ఈమె సంతోష్ శోభన్ ప్రధాన పాత్రలో తెరకెక్కిన కపుల్ ఫ్రెండ్లీ చిత్రంలో హీరోయిన్గా నటించింది. తాజాగా విడుదల అయిన ఈ సినిమాకు మంచి టాక్ రావడం జరిగింది. ఈ చిత్రంలో ఈమె తన నటనతో ప్రేక్షకులను బాగా ఆకట్టుకోవడం వల్ల ఒక్కసారిగా మానసకి టాలీవుడ్ ఇండస్ట్రీలో మంచి గుర్తింపు దక్కింది. ప్రస్తుతం కపుల్ ఫ్రెండ్లీకి మంచి ప్రేక్షకాదరణ దక్కుతుండడంతో ఈ ముద్దుగుమ్మ ఈ సినిమాకు సంబంధించిన ప్రమోషన్లను పెద్ద ఎత్తున నిర్వహిస్తూ వస్తుంది. తాజాగా ఈమె ఓ ఇంటర్వ్యూలో పాల్గొంది. అందులో ఈమెకు తెలుగు సినిమా పరిశ్రమలో ఏ నటులు అంటే ఇష్టం? ఎవరితో సినిమా చేయాలని ఉంది అనే విషయాలను తెలియజేసింది. తాజాగా మానస వారణాసి మాట్లాడుతూ... నేను చిన్న వయసు నుండి టాలీవుడ్ స్టార్ హీరోలు అయినటువంటి మహేష్ బాబు, నాగార్జున, వెంకటేష్ సినిమాలు చూస్తూ పెరిగాను. వారి నటన చాలా ఇష్టం. వారిపై నాకు ఎంతో గౌరవం ఉంది. ఇక నాకు మహేష్ బాబు గారు అంటే చాలా చాలా ఇష్టం. ఆయనతో కలిసి నటించే అవకాశం వస్తే బాగుంటుందని అనుకుంటున్నట్లు ఈమె తాజాగా చెప్పుకొచ్చింది.

## నటుడిని కాబట్టే బతికిపోయాను

టాలీవుడ్ హీరో రానా దగ్గుబాటి హీరోగా, విలన్‌గా నటించి ఎంతోమంది ప్రశంసలు పొందారు. బాహుబలి చిత్రాలతో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందారు. 'బాహుబలి 2' ఘనవిజయం తర్వాత రానా కెరీర్ పీక్స్‌లో ఉన్న సమయంలోనే ఆయన అనారోగ్యం బారిన పడ్డారు. తాజాగా, రానా తన ఆ చేదు అనుభవాలను ఓ పాడ్‌కాస్ట్‌లో వెల్లడించారు. అమెరికాలో కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్స చేయించుకుని ప్రాణాలతో తిరిగి రావడం ఒక ఎత్తైతే, ఆ తర్వాత శారీరకంగా వచ్చిన మార్పులను అంగీకరించడం మరో ఎత్తని చెప్పుకొచ్చారు. ఒకప్పుడు కండలు తిరిగిన భల్లాలదేవుడిగా కనిపించిన తాను, చికిత్స తర్వాత నీరసించిపోయి గుర్తుపట్టలేనంతగా మారిపోయానని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆ సమయంలో తన రూపం మారిపోవడంతో, అప్పటికే సంతకం చేసిన భారీ సినిమాల అడ్వాన్స్‌లను వెనక్కి ఇచ్చేసినట్లు రానా వెల్లడించారు. అసలు తనను తానే గుర్తుపట్టలేని స్థితికి చేరుకున్నట్లు తెలుపుతూ.. "ఆ సమయంలో నేను కేవలం బతికి బయటపడాలనే ఆలోచనతోనే ఉన్నాను. కానీ ఏడాది తర్వాత అద్దంలో చూసుకుంటే నా పాత రూపం కనిపించలేదు. ఒక భారీ రెజ్లర్ కథతో సహా మరికొన్ని పెద్ద సినిమాలు చేయాల్సి ఉంది. కానీ అద్దంలో కనిపిస్తున్న వ్యక్తి ఏమాత్రం ఆ పాత్రలకు సరిపోయేలా లేడు. అందుకే నేను 'హాట్ గాయ్' ఇమేజ్ కోల్పోయానని భావించి, ఆ నిర్మాతలకు డబ్బులు తిరిగి ఇచ్చేశాను" అని రానా తెలిపారు.



## చీరకట్టులో ఆండ్రియా అందాల చిరుజల్లు

మోస్ట్ బ్యూటిఫుల్ సింగర్ మరియు నటి అయిన ఆండ్రియా గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. ఈమె ఎక్కువ తమిళ సినిమాల్లో నటించింది. ఆండ్రియా తెలుగులో తక్కువ సినిమాల్లో నటించినప్పటికీ వాటి ద్వారా మంచి గుర్తింపును సంపాదించుకుంది. ఇప్పటివరకు ఈ బ్యూటీ చాలా సాంగ్స్ పాడింది, స్టేజ్ షోలు కూడా చేసింది. ఈ సింగర్ చాలా సినిమాల్లో తన అందాలతో ప్రేక్షకులను కట్టిపడేసిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఈ ముద్దుగుమ్మ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటూ వస్తుంది. ఎప్పటికప్పుడు తనకు సంబంధించిన అనేక విషయాలను తన అభిమానులతో పంచుకుంటుంది. దాంతో ఈమెకు సోషల్ మీడియా అకౌంట్లో పెద్ద ఎత్తున ఫాలోవర్స్ ఉన్నారు. వీలు చిక్కినప్పుడల్లా ఈ చిన్నది తనకు సంబంధించిన హాట్ లుక్ లో ఉన్న ఫోటోలను కూడా పోస్ట్ చేస్తూ వస్తుంది. అందులో చాలా వరకు వైరల్ అయిన సందర్భాలు కూడా ఉన్నాయి. తాజాగా ఆండ్రియా ఒక ఫోటోషూట్ ను నిర్వహించింది. అందులో ఈమె బ్లూ కలర్ లో ఉన్న శారీని కట్టుకొని అందుకు తగిన బ్లౌజ్ను ధరించి తన ఫ్రంట్ అండ్ బ్యాక్ అందాలు ప్రదర్శితమయ్యేలా స్టిల్స్ ఇచ్చింది. ఈ ఫోటోలలో ఈమె తన అందమైన లుక్స్ తో చీరకట్టుతో యువతను ఆకట్టుకునే విధంగా ఉంది. దాంతో ఈ హాట్ బ్యూటీకి సంబంధించిన చీరకట్టులో ఉన్న ఫోటోలు తెగ వైరల్ అవుతున్నాయి.



## సత్యదేవ్- ఫరియా కాంబో ఫిక్స్.

హీరో సత్యదేవ్ తన కొత్త చిత్రానికి శ్రీకారం చుట్టారు. ఈ ప్రాజెక్ట్ ఆయన 15వ ప్రాజెక్ట్‌గా రాబోతుండగా.. వర్కింగ్ టైటిల్‌తో త్రిశూల్ విజినరీ స్టూడియోస్ బ్యానర్ పై బి.నరేంద్ర రెడ్డి నిర్మిస్తున్నారు. కంప్లీట్ ఎంటర్‌టైనింగ్ స్క్రిప్ట్‌తో దర్శకుడు లక్ష్మినారాయణ పుట్టంచెట్టి తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమాలో ఫరియా అబ్దుల్లా నాయికగా నటిస్తోంది. తాజాగా, హైదరాబాద్ రామానాయుడు స్టూడియోలో ఈ మూవీ పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభమైంది. ఈ ప్రారంభోత్సవానికి బ్లాక్ బస్టర్ డైరెక్టర్ అనిల్ రావిపూడి ముఖ్య అతిథిగా హాజరై హీరో హీరోయిన్లపై క్లాప్ ఇచ్చారు. యంగ్ ప్రొడ్యూసర్ వంశీ నందిపాటి కెమెరా స్విచ్ ఆన్ చేయగా.. లక్ష్మినారాయణ ఫస్ట్ షాట్‌కు డైరెక్షన్ చేశారు. ఈ సందర్భంగా అతిథిగా వచ్చిన ప్రొడ్యూసర్ వంశీ నందిపాటి మాట్లాడుతూ.. నా స్నేహితుడు ప్రొడ్యూసర్ నరేంద్ర మరో మంచి చిత్రాన్ని చేస్తున్నారు. హీరో సత్యదేవ్ గారు ఒక ఔట్ అండ్ ఔట్ ఎంటర్ టైనర్ లో నటిస్తున్నారు. ఈ సినిమా ఆయనకు బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ అవుతుంది. ఈ సినిమా సాధించబోయే విజయం గురించి తర్వాత మళ్లీ మాట్లాడుతాను. డైరెక్టర్ లక్ష్మినారాయణకు కూడా ఈ సినిమా మంచి పేరు తీసుకొస్తుంది. ఈ టీమ్ అందరికీ కంగ్రాట్స్ చెబుతున్నా. అన్నారు. డైరెక్టర్ లక్ష్మి నారాయణ పుట్టంచెట్టి మాట్లాడుతూ.. మా సినిమా జానర్ ఏంటి అని అందరూ అడుగుతున్నారు. అందరి పెదాలపై నవ్వుల పూయించే చిత్రమిది. త్వరలోనే రెగ్యులర్ షూటింగ్‌కు వెళ్తున్నాం. రామ్ మిరియాల అన్న మా సినిమాకు మంచి మ్యూజిక్ చేస్తున్నారు. ఫస్ట్ టైమ్ ఒక కంప్లీట్ మూవీకి ఆయన సంగీతాన్ని అందిస్తున్నారు. సత్యదేవ్ గారి కెరీర్ లో ఇదొక పెద్ద హిట్ కావాలని కోరుకుంటున్నా. మాకు సపోర్ట్ చేసేందుకు ఇక్కడికి వచ్చిన అతిథులకు, మీడియా మిత్రులకు థ్యాంక్స్ చెప్పారు.



The Publisher, Editor seggem kiran kumar 8-6-128/m,TKR collage road , Nandanavanam colony, kharmanghat,Rangareddy, Telangana - 500079.
mail : vaarthasandhya@gmail.com, www.vaarthasandhya.in epaper.vaarthasandhya.in. Cell : 73961 22101 , 99517 51662.